www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

## మౌనం వెనుక మతలబేంటి..?



3

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 153 | ఆదివారం | 20 - 04 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 9 | వెల : 4

## బంగ్లాదేశ్ వ్యాఖ్యలను ఖండించిన భారత్



తొలిఅడుగు, డెస్క్ : పశ్చిమ బెంగాల్‌లో జరుగుతున్న పరిణామాలపై బంగ్లాదేశ్ చేసిన వ్యాఖ్యలను భారతదేశం తిరస్కరించింది. వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ ఈ మధ్య పశ్చిమ బెంగాల్‌లో నిరసనకారులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. ఈ పరిస్థితి కొన్ని ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలకు దారితీసింది. దీనిపై బంగ్లాదేశ్ అధికారి మీడియాతో మాట్లాడుతూ అనుచిత వ్యాఖ్యలు చేయడం వివాదాస్పదమైంది. ఈ వ్యాఖ్యలపై తాజాగా భారత విదేశాంగ అధికార

2


## మగాళ్లకూ రక్షణ కల్పించండి




తొలిఅడుగు, న్యూఢిల్లీ : చట్టాల్లోని లొసుగులను ఆసరాగా చేసుకుని భర్తలపై దొంగ కేసులు బనాయించే భార్యల సంఖ్య ఈ మధ్య పెరుగుతోందని.. సమాజంలో ఈ పరిస్థితులను ఎలా ఫేస్ చేయాలో తెలియక సతమవుతున్న మగాళ్లకు చట్టపరమైన రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ సత్యాగ్రహం

2

## ఆఫ్ఘాన్‌లో భూకంపం



తొలిఅడుగు, ఇంటర్నెట్ డెస్క్: ప్రపంచ వ్యాప్తంగా వరుస భూకంపాలు వణుకుపుట్టిస్తున్నాయి. తాజాగా శనివారం ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దులో 5.8 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఈ భూకంప ప్రకంపనలు

2



# మూసి పునరుజ్జీవం

- బీజేపీ,బీఆర్ఎస్ మూసీ ప్రక్షాళనను అడ్డుకుంటున్నారు..జపాన్లో సీఎం కీలక వ్యాఖ్యలు
- నాలుగో రోజు జపాన్‌లో పర్యటిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి
- పలు ప్రాంతాలను సందర్శించిన సీఎం
- జపాన్‌లోని తెలుగు సమాఖ్య నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ముఖ్యమంత్రి

# చేస్తామంటే



తొలిఅడుగు, హైదరాబాద్ : : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జపాన్ లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులను తీసుకొచ్చేందుకు సీఎం రేవంత్ కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో జపాన్ లో ఉన్న తెలంగాణ వాసులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. "తెలం గాణలో పరిశ్రమలు రావాల్సి ఉంది.. మన దగ్గర భూమి సరిపడా ఉంది.. పరిశ్రమల్ని ఆహ్వానిస్తున్నాం.. గుజరాత్ లో సబర్మతి కట్టుకున్నారు.. బీజేపీ వాళ్లు డిల్లీలో యమున నది శుద్ధి చేస్తామంటారు. కానీ తెలంగాణలో మూసి పునరుజ్జీవం చేస్తామంటే.. బీజేపీ, బీఆర్ఎస్ వాళ్ళు అడ్డుకుంటున్నారు.మూసి ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది.. చెరువుల్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనది.. నడి చెరువులో ఇండ్లు కడితే కూడా కూల్చొద్దు అంటున్నారు.. జపాన్ లో ఉండి మీరు కూడా చూస్తున్నారు.. సాగు నీరు.. పరిశ్రమల ఏర్పాటు..ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పని చేస్తున్నాం.. తెలంగాణ అభివృద్ధికి అందరూ సహకరించాలి.. మీ ఊరు బాగుపడింది అంటే మీకు సంతోషం కాదా.. తెలంగాణ ప్రపంచంతో పోటీ పడాలి.. జపాన్ లో ఉన్న మీరు కూడా మాతృభూమికి అంతో ఇంతో అండగా ఉండండి అని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.



## మేము భయపడం

తొలిఅడుగు, న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మరోసారి విరుచుకుపడ్డారు. నేషనల్ హెరాల్డ్ మనీ లాండరింగ్ కేసులో ఈడీ దాఖలు చేసిన ఛార్జిషీటులో నెంబర్ 1, నెంబర్ 2 నిందితులుగా సోనియాగాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చేర్చినంత మాత్రాన కాంగ్రెస్ పార్టీ భయపడిపోదని అన్నారు. "మేమేమీ బెదిరిపోవడం లేదు. కేవల ప్రతీకారంతోనే నేషనల్ హెరాల్డ్ ఆస్తులను జప్తు చేసి, సోనియాగాంధీ, రాహుల్ గాంధీపై ఈడీ

2

## ఈ ఏడాది చివర్లో భారత్‌లో మస్క్ పర్యటన



తొలిఅడుగు, న్యూఢిల్లీ : ఈ ఏడాది చివరిలో తాను భారత్‌లో పర్యటించనున్నట్లు ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ శనివారం వెల్లడించారు. ప్రధాని మోదీతో శుక్రవారం ఫోన్‌లో సంభాషించిన తర్వాత మస్క్ నుంచి ఈ ప్రకటన రావడం గమనార్హం. మస్క్ సంస్థ టెస్లా భారత్‌లో విద్యుత్ వాహనాలను విడుదల చేయడానికి సిద్ధం అవుతున్న వేళ ఆయన ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం.

2

## తెలంగాణలో మొదటి శివంగి టీమ్..!

### ఆడపిల్లలు కాదు.. ఆడ పులులు..



తొలిఅడుగు, హైదరాబాద్ : నిర్మల్ జిల్లా పోలీసు వ్యవస్థలో మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ప్రత్యేకతతో "టీం శివంగి" అనే పేరుతో ఒక మహిళా కమాండో స్పెషల్ టీమ్‌ను ఏర్పాటు చేశారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలనే ధ్యేయంతో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపిఎస్ ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేశారు. ఈ టీమ్‌ను మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క

2

## చికెన్ ప్రియులకు అదిరిపోయే గుడ్‌న్యూస్!



తొలిఅడుగు, అమరావతి : చాలా మంది నాన్‌వెజ్ ప్రియులు ఇష్టంగా తినేది చికెన్. అధిక ప్రొటీన్‌తో పాటు నోటికి మంచి రుచికరంగా ఉంటుంది. అందుకే చాలా మంది చికెన్‌ను ఎంతో ఇష్టంగా తింటారు. ముక్క లేనిదే ముద్ద దిగని వాళ్లు కొందరుంటారు.. వీళ్లు చికెన్‌ను సరదాగా రోజూ తినేస్తారు. ఇలాంటి వాళ్లంతా కొంతకాలంగా గతం కంటే కాస్త తక్కువగా చికెన్ తింటున్నారు. మనసులో చికెన్ కుమ్మేయాలని ఉన్నా.. బర్డ్ ఫ్లూ భయంతో కాస్త తినడం తగ్గించారు. ఇటీవలె కాలంలో బర్డ్

2

## వక్ఫ్ సవరణ చట్టంపై పోరాటం



తొలిఅడుగు, హైదరాబాద్ : వక్ఫ్ సవరణ నల్ల చట్టాన్ని ఉపసంహరించే వరకు కేంద్రంపై తమ పోరాటం కొనసాగుతుందని మజ్లిస్ పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ స్పష్టం చేశారు. ముస్లిం మైనారిటీలకు చెందాల్సిన ఆస్తులను కాజేసేందుకే మోదీ రాజ్యాంగ వ్యతిరేకంగా వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకువచ్చారని ఆరోపించారు. హిందూ, సిక్కు వర్గాలను కూడా సమన్వయం చేసుకుంటూ దేశ

2

## రైతులకు మహాప్రసాదం భూభారతి

తొలిఅడుగు, హైదరాబాద్ : పేదరైతు కన్నీరు తుడవాలని రేవంత్‌రెడ్డి నాయకత్వంలో భూభారతి చట్టం తీసుకువచ్చామని, ఇది రైతులకు మహా ప్రసాదం లాంటిదని రెవెన్యూ, గృహనిర్మాణ, పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ధరణి నలుగురు వ్యక్తులు, నాలుగు గోడల మధ్య కూర్చొని తయారు చేసిన చట్టం. ఇది పేద ప్రజలను రైతులను ఆదాలపాతాలానికి తొక్కిందని ఆరోపించారు. అందుకే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధరణి చట్టాన్ని బంగాళఖాతంలో కలిపేశారని అన్నారు. శనివారం

2



# బంగ్లాదేశ్ వ్యాఖ్యలను ఖండించిన భారత్

మొదటిపేజీ తరువాయి

ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రణధీర్ జైస్వాల్ మీడియాతో మాట్లాడుతూ "పశ్చిమ బెంగాల్‌లో జరిగిన సంఘటనలకు సంబంధించి ఢాకా చేసిన వ్యాఖ్యలను తిరస్కరిస్తున్నాము. బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై జరుగుతున్న వేధింపులపై భారతదేశం వ్యక్తం చేస్తున్న ఆందోళనలకు కప్పిపుచ్చేందుకు ఢాకా కపట ప్రయత్నాలు చేస్తోంది. అనవసరమైన వ్యాఖ్యలు చేయడం మాని బంగ్లాదేశ్ తమ దేశంలో సొంత మైనారిటీల హక్కులను కాపాడుకోవడంపై దృష్టి పెట్టడం మంచిది" అని హితవు పలికారు. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ ముఖ్య సలహాదారు ముహమ్మద్ యూనస్ ప్రెస్ సెక్రటరీ షఫీకుల్ ఇస్లాం ఇటీవల మీడియాతో మాట్లాడుతూ, బెంగాల్‌లో జరిగిన హింసలో ముగ్గురు ముస్లిం సోదరులు ప్రాణాలు కోల్పోవడం, ఆస్తి నష్టం కలిగించేలా దాడులు జరగడాన్ని ఖండిస్తున్నామని పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్ సంఘటనలో బంగ్లాదేశ్‌ను ఇరికించడానికి భారతదేశం చేస్తున్న ప్రయత్నాన్ని ఢాకా తీవ్రంగా నిరసిస్తోందని అన్నారు. ఇండియాలో మైనారిటీలుగా ముస్లిం ప్రజలను రక్షించడానికి అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన న్యూఢిల్లీ, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని కోరారు. వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ముస్లిం సమాజం నిరసనలు వ్యక్తం చేసిన సమయంలో ముర్షిదాబాద్‌తో సహా పశ్చిమ బెంగాల్‌లోని కొన్ని ప్రాంతాలు గత కొన్ని రోజులుగా మతపరమైన హింసను చవిచూశాయి.

# మగాళ్లకూ రక్షణ కల్పించండి

మొదటిపేజీ తరువాయి

చేపట్టారు పురుషులు. మగవారి హక్కుల కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపట్టారు. సేవ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో "సేవ్ ఇండియన్ ఫ్యామిలీ మూవ్‌మెంట్" పేరుతో నిర్వహించిన ధర్నాలో దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల నుంచి 2000 పురుషులు పాల్గొనగా.. ఈ నిరసన లో మహిళలూ వీరికి అండగా నిలబడటం విశేషం. భార్యాభర్తలు ఇద్దరూ సమానమేనని.. స్వార్థం కోసం భర్తపై వరకట్నం, వేధింపుల పేరుతో కేసులు వేస్తున్న భార్యల నుంచి భర్తలను కాపాడాలని భార్యా బాధితుల సంఘం కేంద్రాన్ని డిమాండ్ చేసింది. వరకట్నం కేసులు అన్నింటిలో భర్తను, వారి కుటుంబ సభ్యులనే దోషులుగా పరిగణించడం సరికాదని.. పురుషుల కోసం ప్రత్యేక చట్టాలు తీసుకురావాల్సిందేనని కోరారు. 498చట్టం వెంటనే రద్దు చేయాలని.. మొదట విచారణ జరిపాకే స్థానిక పోలీసులు కేసులు నమోదు చేయాలని.. నిజానిజాలు తెలుసుకోకుండా కేసులు నమోదు చేయకూడదని డిమాండ్ చేశారు. ఆడవాళ్లకు భర్తల వేధింపుల నుంచి కాపాడేందుకు ప్రత్యేక జాతీయ మహిళా కమిషన్ ఉన్నట్లే.. అక్రమ కేసులు, గృహహింసకు గురవుతున్న భర్తల కోసం కూడా ప్రత్యేక జాతీయ కమిషన్ కేంద్రం ఏర్పాటు చేయాలని.. మగాళ్ల కోసం ప్రత్యేక చట్టాలు, హీ టీంలు తీసుకురావాలని ధర్నాలో పాల్గొన్న భార్యాబాధితులు డిమాండ్ చేశారు.

# ఆఫ్ఘాన్‌లో భూకంపం

మొదటిపేజీ తరువాయి

ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతం, జమ్మూ కశ్మీర్‌లోని కొన్ని ప్రాంతాలు తాకినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ తెలిపింది. భూకంపం మధ్యాహ్నం 12:17 గంటలకు వద్ద ఉపరితలం క్రింద 86 కి.మీ లోతులో సంభవించింది. భూకంప కేంద్రం ఆఫ్ఘనిస్తాన్ - తజికిస్తాన్ సరిహద్దు ప్రాంతంలో ఉంది. ఇది టెక్టోనిక్ కదలికల కారణంగా భూకంప కార్యకలాపాలకు గురయ్యే ప్రాంతం. కాగా, కశ్మీర్‌లోని పూంచ్ నుండి వచ్చిన వీడియోల్లో భూమి కంపించడం ప్రారంభించిన కొద్ది క్షణాల్లోనే ప్రజలు భవనం నుంచి బయటకు పరుగెత్తుతున్నట్లు కనిపించింది. ఈ భూకంపానికి సంబంధించి, అలాగే సరిహద్దుకు ఇరువైపులా ప్రాణనష్టం గురించి మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

# మేము భయపడం

మొదటిపేజీ తరువాయి



అని పార్టీ ప్రధాన కార్యదర్శులతో శనివారం నాడిక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఖర్గే అన్నారు. ఈడీ చర్య యాదృచ్ఛికంగా జరిగినది కాదని, అహ్మదాబాద్‌లో ఏఐసీసీ సమావేశం నిర్వహించిన వెంటనే ఈ చర్యలకు దిగిందని అన్నారు. వక్ఫ్ అంశంపై కేంద్రం. బీజేజీ నేతలు వదంతులు వ్యాప్తి చేస్తున్నారని, వారి కుట్రలను కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి వెళ్లి బహిర్గతం చేస్తుందని ఖర్గే స్పష్టం చేశారు. వక్ఫ్ అంశంపై కాంగ్రెస్, విపక్ష పార్టీలు లేవనెత్తిన కీలకమైన పాయింట్లకు సుప్రీంకోర్టు ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా విపక్ష పార్టీలన్నింటినీ కాంగ్రెస్ పార్టీ ఏకతాటిపైకి తెచ్చిందని, ఆల్ ఇండియా బ్లాక్ భాగస్వాములు కూడా మనకు మద్దతుగా నిలిచారని చెప్పారు.

# చికెన్ ప్రియులకు అదిరిపోయే గుడ్‌న్యూస్!

మొదటిపేజీ తరువాయి

ఫ్లూతో పెద్ద సంఖ్యలో కోళ్లు మరణించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో చికెన్ ధరలు సైతం పడిపోయాయి. ఈ నేపథ్యంలోనే చికెన్ లవర్స్‌కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక సూచనలు చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడా బర్డ్ ఫ్లూ లేదని పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ టీ.దామోదర నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని భోపాల్‌లోని జాతీయ అత్యున్నత భద్రతా జంతు వ్యాధుల సంస్థ నిర్ధారించిందని ఆయన పేర్కొన్నారు. ఈ సంవత్సరం ప్రారంభంలో పెద్ద ఎత్తున కోళ్ల మరణాలు సంభవించగా శాంపిల్స్ భోపాల్ పంపించి టెస్ట్ చేయించినట్లు చెప్పారు. పల్నాడులో బర్డ్ ఫ్లూ తో చిన్నారి మృతి చెందిన ప్రాంతంలో 70 మంది శాంపిల్స్ పరీక్షించగా నెగిటివ్ వచ్చిందని వెల్లడించారు. కాబట్టి నాన్‌వెజ్ ప్రియులు, ముఖ్యంగా చికెన్ అంటే లొట్టలేసుకునేవాళ్లు ఇక భయపడాల్సిన పనిలేదు. చికెన్‌ను ఇష్టమొచ్చినట్లు లాగించేయండి.



# తెలంగాణలో మొదటి శివంగి టీమ్..!

మొదటిపేజీ తరువాయి

అధికారికంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాలలో ముందుండాలన్న ఆశయంతో నిర్మల్ ఎస్పీ తీసుకున్న నిర్ణయం ప్రశంసనీయం అన్నారు. ఇటీవల మామడ చిట్టడవిలో తప్పిపోయిన నలుగురు మహిళలను శివంగి టీమ్ ఎంత కృషి చేసి కనుగొన్నదీ, వారి చొరవ, ధైర్యసాహసాలు అభినందనీయమని మంత్రి అన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఈ విధంగా శివంగి టీమ్‌లను ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వాలని సూచించారు. శిక్షణ కష్టం అనుకోకుండా, ఆసక్తితో చేయాలని మంత్రి సీతక్క సూచించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు ఏ జిల్లాలో కూడా లేని విధంగా, మహిళలు పురుషులతో సమానంగా ముందుకు రావాలన్న సంకల్పంతో, ఎంపిక చేసిన మహిళలకు 45 రోజుల కఠోర శిక్షణ ఇవ్వడం జరుగుతుందని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల తెలిపారు. ఈ శిక్షణ ద్వారా మహిళలకు ప్రత్యేక అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు. దేశంలోని త్రివిధ దళాలలో ఉన్న స్పెషల్ కమాండో ఫోర్సులు, ఆర్మీ కమాండోలు, నేవీలో మార్కోస్, అలాగే ఎన్‌ఎస్జీ, ఎస్‌పీజీ వంటి అత్యుత్తమ బలగాలు, మన రాష్ట్రంలో గ్రేహౌండ్స్ బలగాలు పనిచేస్తున్నాయి. అయితే, ఇప్పటివరకు మహిళ కమాండోలు ఏ రాష్ట్రంలో లేరని ఎస్పీ తెలిపారు. ఈ నేపథ్యంలో వినూత్న ఆలోచనలతో 'టీం శివంగి'ని తయారు చేయడం జరిగిందని నిర్మల్ జిల్లా ఎస్పీ జానకీ షర్మిల వెల్లడించారు. ఈ టీమ్‌కు అధునాతన ఆయుధాలపై శిక్షణ ఇచ్చారు. వాటిని వినూత్న రీతిలో వాడేలా తీర్చిదిద్దారు. తెలంగాణ పోలీసులలో అత్యాధునిక నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చి, జిల్లా స్థాయిలో పరిచయం చేశారు. ఈ టీమ్‌ను పురుష పోలీసు కానిస్టేబుల్ స్థాయికి ధీటుగా తీర్చిదిద్దినట్టు ఆమె తెలిపారు.

ఈ శిక్షణలో భాగంగా మహిళలకు శారీరక దృఢత్వం పెంపొందించడమే కాకుండా, రన్నింగ్ రేసులు, వెర్టికల్ రోప్ క్లైంబింగ్, మనుగడ పద్ధతులు, యుద్ధ తంత్రాలు, పేలుడు పదార్థాల వినియోగం, అన్ని రకాల ఆయుధాలపై శిక్షణ ఇచ్చారు. ముఖ్యంగా ఆధునిక టెక్నాలజీతో కూడిన ఆయుధాలపై ఫైరింగ్, ఆయుధాల నిర్వహణ, ఫీల్డ్ సిగ్నల్స్, మ్యాప్ రీడింగ్, మ్యాప్ లేకుండా నావిగేషన్, ఆకస్మిక వ్యూహాలు రూపొందించడం, శత్రు కదలికలు అంచనా వేయడం, అడవిలో సంకేతాలను అర్థం చేసుకోవడం, నిఘా పద్ధతులు, ఆకస్మిక దాడులు, ఎదురు దాడులపై శిక్షణ అందించారు. అంతేకాకుండా, ఒక్కొక్కరిని ఒక్కో విభాగంలో నిపుణులుగా తీర్చిదిద్దారు. కొంతమందికి యుద్ధ తంత్రాలపై, మరికొంతమందికి ఫీల్డ్ సిగ్నల్స్, ఇంకొంతమందికి ఫైరింగ్, మరో వర్గానికి నిఘా వ్యవస్థలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగింది. వీరందరినీ ఒక సమర్ధవంతమైన స్పెషల్ టీమ్‌గా రూపొందించి, జిల్లా పోలీసు వ్యవస్థలోకి సమర్ధంగా ప్రవేశపెట్టారు. ఈ ప్రయోగం ద్వారా మహిళా భద్రత, సామర్థ్యాలు, సమానతకు కొత్త దిశగా అడుగులు పడుతున్నారు. "టీం శివంగి" రాష్ట్ర వ్యాప్తంగా ఒక ఆదర్శంగా నిలిచే అవకాశముంది.

# రైతులకు మహాప్రసాదం భూభారతి

మొదటిపేజీ తరువాయి

జోగుళాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలో భూ భారతి 2025 చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు ధరణి ద్వార కలిగిన ఇబ్బందులు, దానితో నష్టపోయిన రైతులకు అండగా ఉండేం దుకు భూభారతి చట్టం వచ్చామని వివరించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతు పేరు, సర్వేనెంబర్లు, భూమి విస్తీర్ణం తప్పుగా పడితే రూ.1000 చెల్లించి దరఖాస్తు చేసుకొని ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగినా పరిష్కారం లభించేం ది కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు భూ భారతి చట్టం ద్వార అధికారులు మీ గ్రామానికే వచ్చి రూపాయి ఖర్చు లేకుండా పరిష్కారం చూపుతారని తెలిపారు. సాదాబైనామాతో కొనుగోలు చేసి తరతరాలుగు పాస్ పుస్తకాలు లేకుండా వ్యవసాయం చేస్తున్నారో వారందరికి ఈ చట్టం పరిష్కారం చూపుతోందని వివరించా రు. అయితే 2020 ధరణి చట్టంలో రిజిస్ట్రేషన్ చేసుకొన్న అర్హులైన దరఖాస్తు దారులందరికీ పరిష్కారం చూపుతుందని వివరించారు. ఈ చట్టంలో ఏవైనా తప్పులు జరుగుతాయోనని మొదట పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. నాలుగు దిక్కుల నాలుగు జిల్లాలో నాలుగు మండలాల్లో దీనిని పరిశీలన చేస్తున్నామని వివరించారు. మే మొదటి వారం నుంచి రెవెన్యూ అధికారులు మీ గ్రామానికి వచ్చి రైతులతో దరఖాస్తులు స్వీకరించి జూన్ 2వ తేదీ నాటికి పరిష్కారం చూపుతారని వివరించారు. ప్రతీ మనిషికి ఆధార్ కార్డు ఎలా ఉందో భవిష్యత్తు లో భూమికి కూడా భూధార్ కార్డును ఇచ్చేందుకు చట్టం లో పెట్టాం. దరణి చట్టంలోని లోపం వలన సాదాబైనామా దరఖాస్తులు 9,26,000 పెండింగ్‌లో ఉన్నా యని తెలిపారు. అందులోని అర్హులైన వారికి పరిష్కారం చూపిస్తామని వివరించారు. గత ప్రభుత్వంలో కొందరు భూములు లేకపోయిన రైతబంధు తీసుకున్నారు. వారందరిని ఏరిపారేస్తున్నామని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యం పంపిణీ, రూ.500లకే గ్యాస్ తదితర పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు. త్వరలో జిల్లాలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు శంకుస్థాపన చేస్తామని వివరించారు. కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ మల్లు రవి, డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, కలెక్టర్ బీఎం సంతోష్, అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు తదితరులు పాలొన్నారు.



# ఈ ఏడాది చివర్లో భారత్‌లో మస్క్ పర్యటన

మొదటిపేజీ తరువాయి

ప్రధాని మోదీతో సంభాషించడాన్ని గౌరవంగా భావిస్తున్నట్లు మస్క్‌శనివారం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ(డోజ్)లో ఆయన కీలక పాత్ర వహిస్తోన్న విషయం తెలిసిందే. కాగా సుదీర్ఘ కాలంగా భారత మార్కెట్లో ప్రవేశించేందుకు ఎదురుచూస్తోన్న మస్క్ సంస్థ టెస్లా అందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. ముంబయికి దగ్గరలోని ఒక ఓడరేవుకు టెస్లా కొన్ని వేల విద్యుత్ వాహనాలను మరి కొద్ది నెలల్లో రవాణా చేయనుందని బ్లూమ్‌బర్గ్ ఒక కథనంలో పేర్కొంది. టెస్లా ఈ ఏడాది మూడో త్రైమాసికంలో ముంబయి, ఢిల్లీ, బెంగళూరు వంటి ముఖ్య నగరాల్లో విక్రయాలు కూడా ప్రారంభించనున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ టారిఫల మోత, ఎగుమతులు, దిగుమతుల్లో కల్లోలం నేపథ్యంలో.. భారత్, అమెరికా మధ్య వాణిజ్య చర్చలు జరగనున్నాయి. అమెరికాలోని వాషింగ్టన్‌లో ఈ నెల 23 నుంచి మూడు రోజుల పాటు జరిగే ఈ చర్చల్లో సుంకాలు, ఇతర సమస్యలు, కస్టమ్స్ ఏర్పాట్లు సహా 19 అంశాలపై ఇరు దేశాల ఉన్నతాధికారులు చర్చించనున్నారు. ఈ చర్చల్లో భారత బృందానికి కేంద్ర వాణిజ్య శాఖ అదనపు కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ నేతృత్వం వహిస్తారు.

# వక్ఫ్ సవరణ చట్టంపై పోరాటం

వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఆలిండియా ముస్లిం పర్సనల్‌లా బోర్డు ఆధ్వర్యంలో దారుల్‌సలాం మైదానంలో నిర్వహించిన నిరసన సభలో ఒవైసీ ప్రసంగించారు. రాజ్యాంగాన్ని రూపొందించే సమయంలో అంబేద్కర్ మత పరమైన విధానాలు, సంప్రదాయాలను గౌరవించాలని స్పష్టం చేశారని గుర్తు చేశారు. అయితే తానే గొప్ప మేధావినని భావిస్తూ వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకువచ్చిన మోదీ... అంబేద్కర్ కాలి ధూళితో కూడా సమానం కాదని ఒవైసీ వ్యాఖ్యానించారు. ప్రధానిగా మోదీ పదకొండేళ్లుగా దేశంలో ముస్లింలను అణిచివేయడానికి ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని ఒవైసీ ఆరోపించారు. వక్ఫ్ సవరణ చట్టంతో పాటు ఇతర నల్ల చట్టాల వల్ల దేశం బలహీనంగా మారుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

# మౌనం వెనుక మతలబేంటి..?

- అనుమతులు లేకుండా అదనపు అంతస్తులు
- బిల్డర్ల అరాచకం
- అధికారులకు కాసుల వర్షం
- కళ్లముందు సాక్ష్యాలుగా ఉన్నా పట్టించుకోని అధికారులు
- గతంలోనే సుమారు 3కోట్లతో స్థలం కొన్న గత టౌన్ ప్లానింగ్ అధికారి
- అనుమానాలకు తావిస్తోన్న అధికారుల తీరు..

## అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటాం

– ఉపేందర్ రెడ్డి, జోనల్ కమిషనర్, శేరిలింగంపల్లి



సర్కిల్ 20 పరిధిలో జరుగుతున్న అక్రమ అంతస్తులు మరియు నిర్మాణాల పై విచారణ ప్రారంభించాం. శ్రీరాంనగర్, అంజయ్య నగర్, నలగండ్ల, డి ఎల్ ఎఫ్ తో పాటు మరి కొన్ని ప్రాంతాలకు సంబంధించిన పూర్తిస్థాయి నివేదికకు ఇప్పటికే ఆదేశించాం. తదుపరి చర్యలను తీసుకుని, నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన బహుళ అంతస్తులపై కొరడా ఝుళిపిస్తాం. ఎంతటివారైనా సరే చర్యలు తప్పవు"

తొలిఅడుగు, హైదరాబాద్ : ఓ వైపు ప్రభుత్వం ఆక్రమణలను, నిబందనలకు అనుగుణంగా లేని భవనాలపై చర్యలు తీసుకుంటామని చెప్తున్న అక్రమ నిర్మాణాదారులలో చలనం లేదు. అక్రమ భవంతులు మాత్రం అంతే వేగంగా నిర్మాణం జరుగుతున్నాయి. నిబంధనలను తుంగలో తొక్కి మరీ అక్రమ నిర్మాణాలను ఆకాశానికి తాకేలా నిర్మిస్తున్నారు. అనుమతులు ఒకలా ఉంటే.. దానికి విరుద్ధంగా భవన నిర్మాణాలు సాగిస్తున్నారు. అయితే ఈ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అధికారులు మాత్రం మౌనంగా ఉంటున్నారు. వారి మౌనంలో ఆంతర్యం అర్థం కాకుండా ఉంది. ఆ అధికారుల మౌనం వల్ల అమాయకుల ప్రాణాలకు భద్రత లేకుండా పోతుంది. కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరాంనగర్ కాలనీలో ప్లాట్ నెంబర్ 266, 269లలో బహుళ అంతస్తుల భవనాలను నిర్మిస్తున్నారు. సదరు నిర్మాదారులు ఉన్న అనుమతికి మించి నిర్మిస్తున్నారు. మూడంతస్తుల వరకు అనుమతి ఉంటే దానిని సదరు నిర్మాణదారులు మరో మూడు అదనపు అంతస్తులు నిర్మించారు ఆపై పెంట్ హౌస్ నిర్మాణం సాగిస్తున్నారు. ఇలాంటి అక్రమ కట్టడాల పై చర్యలు తీసుకోవడానికి కనీసం అధికారులు అటువైపు వెళ్లడం లేదంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.

**– అధికారుల తీరుపైనే అనుమానం..!**

హైడ్రా నిన్నటికి నిన్న జోనల్ పరిధిలో ఉన్న హాఫీజ్ పెట్ లో సుమారు 17 ఎకరాలలో ఉన్న ఆఫీసులను, భవంతులను కులుస్తూ మరో వైపు హైడ్రా చర్యలు తీసుకొని అక్రమాలను గుర్తించే పనిలో ఉంటే... కొందరు నిర్మాణ దారులు మాత్రం తమకు ఇష్టం వచ్చినట్లు నిర్మిస్తూ కోట్ల సంపాదనే ధ్యేయంగా చూస్తున్నారు. జీహెచ్ఎంసీలో పకడ్బందీగా వ్యవహరించాల్సిన అధికారులు చూసి చూడనట్లు వదిలేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అక్రమాలపై ఫోకస్ పెట్టాల్సిన వారు అవేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారంటే... అక్రమ నిర్మాణదారులకు ముట్టజెప్పాల్సింది మూటలు అందించడం వల్లనే ఇటువైపు కన్నెత్తి చూడడానికి కూడా రాలేకపోతున్నారనే ఆరోపణలు గట్టిగా విన్పిస్తున్నాయి. కొందరు అధికారులు పరోక్షంగా అక్రమ నిర్మాణ దారులకు అండగా ఉండి ఆ అక్రమాలు బయటకు, ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లకుండా మ్యానేజ్ చేస్తున్నారా ! అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఓ వైపు హైడ్రాకు పూర్తి అధికారాలు ఇస్తుంటే.. ఇటువంటి ఇల్లీగల్ పనులకు వెన్నుదన్నుగా నిలుస్తున్నది ఎవరనేది అర్థం కావడం లేదు. సామాజిక మాధ్యమాలు, పత్రికల ద్వారా ఘటనకు సంబందించిన విషయం బయటకు వచ్చినా కనీస చర్యలు తీసుకోవడం లేదంటే ఇంత బలంగా ఎవరు అక్రమ నిర్మాణదారులకు అండగా నిలుస్తున్నారనేది అంతుచిక్కడం లేదు. ఒకవేళ సదరు నిర్మాణ దారుడు అధికారులకు భారీ స్థాయిలో ముడుపులు అప్పజెప్పారా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఓ వైపు హైడ్రా అక్రమ నిర్మాణాలు అని సామాన్యుల ఇళ్లను కూల్చిన ఘటనలు ఉన్నాయి. అటువంటప్పుడు ఈ బహుళ అంతస్తులపై సమగ్రంగా విచారణ చేయకపోవడంలోనే ఆంతర్యం అంతుచిక్కకుండా పోతుంది. ఇటువంటి నిర్మాణాలపై పలుమార్లు పిర్యాదులు వచ్చిన పలు పత్రికలలో కథనాలు వచ్చిన నియంత్రించాల్సిన అదికారులే నిమ్మకు నీరెత్తినట్లుగా ఉండడంలో ఆంతర్యం అంతు చిక్కడం లేదని కాలనీ వాసులు వాపోతున్నారు.

**– కళ్లముందు సాక్ష్యాలుగా నిర్మాణాలు..**

కళ్లముందు అక్రమ నిర్మాణాలు ఎంతో ఎత్తుకు నిర్మాణం దాల్చుకుంటున్నాయి. అవి అక్రమమనే సాక్ష్యాలు గా ఉన్నప్పటికీ అధికారులు వాటిని అడ్డుకోవడంలో విఫలమవుతున్నారు. ఫలితంగా సామాన్యులు బిక్కు బిక్కుమంటూ ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వం, హైడ్రా అధికారులు చర్యలు ముమ్మరం చేస్తున్నా.. అమలు చేయడంలో అధికారుల అలసత్వం కన్పిస్తుంది. ఆదిలోనే ఈ అక్రమ నిర్మాణాలకు చెక్ పెట్టి అడ్డుకోవాల్సిన వారే స్పందించకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికై హైడ్రాకు మరిన్ని అధికారాలు వచ్చాయి.. అయితే హైడ్రా ముందుగా నిర్మాణాల పై సమగ్ర రిపోర్టును తెప్పించుకోవాలి. నిర్మించాల్సింది ఎంతా...? నిర్మిస్తున్నది ఎలా అనే అనుమతులపై ఆరా తీస్తే తప్పా ఇవి ఆగవు. నిర్మాణాలు పూర్తయిన తరువాత కూల్చడం కంటే... నిర్మాణాలు జరుగుతున్నప్పుడే అడ్డుకుంటే బాగుంటుంది. ఆ దిశగా ఇప్పటికైనా మరింత దృష్టి సారించడంతో పాటు... ఆయా పరిధిలో పని చేసే జీహెచ్ఎంసీ అధికారుల పని తీరుపై కూడా పరిశీలన చేయాల్సిన అవసరం ఉంది. ఆ ఇంటి దొంగలను పట్టుకోగలిగితే... అక్రమ నిర్మాణాలను ఆదిలోనే ఆపొచ్చు. జీహెచ్ఎంసీ అధికారులపై ఓ నజర్ సారించాల్సిన అవసరం ఉంది. లేకుంటే ఈ అక్రమ నిర్మాణదారులు మరింత రెచ్చిపోయే అవకాశాలు ఉన్నాయి.

**బిల్డర్ల అరాచకం – అధికారులకు కాసుల వర్షం**

దేశంలోనే విశిష్ట స్థానం సంపాదించుకున్న హైదరాబాద్ నగరం, అక్రమ నిర్మాణాల కారణంగా అభాసుపాలవుతోంది. అధికారులు ధనదాహం, అక్రమ నిర్మాణదారుల కాసుల కక్కుర్తితో నగరంలో అక్రమ నిర్మాణాలు కోకొల్లలుగా పుట్టుకొస్తున్నాయి. ఈ క్రమంలో దేశ సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలను సైతం తుంగలో తొక్కి మరి అక్రమార్కులు పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలను చేపడుతున్నారు. ఈ క్రమంలోనే వేల సంఖ్యలో అక్రమ నిర్మాణాలను చేపట్టి, అధికారులను సైతం కాసుల వర్షంలో ముద్దజేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ఆయా అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికార యంత్రాంగాన్ని అక్రమార్కులు తమ చెప్పుచేతల్లో ఉంచుకుంటున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.

**సర్కిల్ 20లో సిబ్బందికి కాసుల పంట**

శేరిలింగంపల్లి సర్కిల్ లో పనిచేస్తున్న సిబ్బందికి ఈ సర్కిల్ కామధేనువుగా మారినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో ఇక్కడ పనిచేసిన డిప్యూటీ కమిషనర్ మొదలుకొని టౌన్ ప్లానింగ్ ఏసీపీలు, చైన్మెన్లు, సెక్షన్ ఆఫీసర్లు అవినీతి అధికారుల ప్రైవేట్ సైన్యం వరకు అక్రమ వసూళ్లతో కోట్లు గడించినట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది. అంతేకాకుండా గత టౌన్ ప్లానింగ్ అధికారి జోనల్ కార్యాలయంకు కూతవేటు దూరంలో ఉన్న హెచ్ ఏ ఎల్ లేఅవుట్ లో సుమారు 3 కోట్ల వెచ్చించి 200 గజాల స్థలం కొన్నాడంటే ఎంత అక్రమ సంపాదన ఉందో ఊహకే అందని పరిస్థితి. ఈ సర్కిల్ లో కాంట్రాక్ట్ సిబ్బంది సైతం అక్రమ వసూళ్ళలో చక్రం తిప్పినట్లు ప్రచారం జరుగుతుంది.



– అంజయ్య నగర్ లో అక్రమ నిర్మాణం



శ్రీరామ్ నగర్ బి బ్లాక్ ప్లాట్ నెం 269 లో అక్రమ అంతస్తుల భవనం



శ్రీరామ్ నగర్ బి బ్లాక్ ప్లాట్ నెం 266 అక్రమ నిర్మాణం

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక
జనరల్ న్యూస్
ఆదివారం
20 - 04 - 2025


# మానవ మనుగడకు స్ఫూర్తిగా నిలుస్తున్న ఏసుక్రీస్తు బోధనలు

**- ఏసు ప్రభువు పుట్టుక ప్రపంచ శాంతికి దోహదం**
**- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి**



తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 19 : మానవాళి మనుగడకు ఏసుక్రీస్తు బోధనలు స్ఫూర్తిగా నిలుస్తున్నట్లు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని గజ్వేల్ ఇందిరా పార్కు చౌరస్తా నుండి ప్రజ్ఞాపూర్ వరకు ర్యాలీ నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏసుక్రీస్తు పుట్టుక లక్ష్యం మానవుడిని పాపాల నుండి విముక్తి చేయడం, సర్వ మానవుల పాపాలను తనపై వేసుకొని సిలువతో మృతి చెంది ఆదర్శంగా నిలిచినట్లు చెప్పారు. ఏసుక్రీస్తులోని సేవా భావం, నిష్కల్మషత్వం, త్యాగనిరతి, ప్రేమానురాగం, క్షమించే తత్వం మానవాళికి మార్గదర్శకంగా నిలిచినట్లు గుర్తు చేశారు. ముఖ్యంగా ఏసుక్రీస్తు విశ్వవ్యాప్తం పొంది, సార్వభౌమత్వ స్థానం పొందినట్లు చెప్పారు. అయితే సృష్టికి మూలమైన ఏసు ప్రభువు తన పునరుత్థానం ద్వారా కొత్త సృష్టికి మూలంగా నిలిచినట్లు స్పష్టం చేశారు. కాగా పాప ప్రక్షాళన కోసం దేవుని బిడ్డగా జన్మించిన ప్రభువు తన జీవితాన్ని త్యాగం చేయగా, ఏసుక్రీస్తు జన్మించిన బెత్లెహేమ్, జెరూసలాం పవిత్ర స్థలంగా రూపుదిద్దుకున్నట్లు చెప్పారు. అయితే క్రీస్తుపై నమ్మకం ఉంచడం ద్వారా నిత్య జీవనంలో నిత్య ఆనందం పొందవచ్చని ప్రజల నమ్మకం, భావనగా ఉన్నట్లు వివరించారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు రూబెన్, బాపురెడ్డి, ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంక్షారెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మైనార్టీ సెల్ జిల్లా నేత సమీర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు మొనగారి రాజు, రాములు గౌడ్, గాదేపల్లి శ్రీను సూకేందర్ రెడ్డి, యాదగిరి, సురేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథపల్లి: టోల్ ప్లాజాను ఢీ కొట్టిన లారీ.





తొలిఅడుగు, జనగామ, ఏప్రిల్ 19 : జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలోని కోమల్ల టోల్ ప్లాజా వద్ద శనివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం..వేగంగా వచ్చిన ఓ లారీ అదుపుతప్పి టోల్ ప్లాజాను ఢీకొట్టింది. ప్రమాద సమయంలో అక్కడి సిబ్బంది సహా వాహనాల రాకపోకలు కొనసాగుతున్నాయి. అదృష్టవశాత్తు ఎవరికి ఎలాంటి ప్రాణాపాయం జరగలేదు. లారీ డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్లు సమాచారం. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# అతిథి హాస్పిటల్స్ సిబ్బందికి బకాయి పడిన జీతాలు వెంటనే ఇవ్వాలి

**- సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య**
**- కార్మిక శాఖ కార్యాలయం ముందు ధర్నా**



తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 19 : గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పరిధిలోని అతిథి హాస్పిటల్ లో పనిచేస్తున్న డాక్టర్స్ నర్స్ పారామెడికల్ హౌస్ కీపింగ్ తదితర రూపాల్లో పనిచేస్తున్న కార్మికులందరికీ బకాయి ఐదు నెల జీతాలు వెంటనే ఇవ్వాలని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య అసుపత్రి యజమాన్యాన్ని డిమాండ్ చేశారు శనివారం రోజున గజ్వేల్ పట్టణంలో ఉన్నటువంటి కార్మిక శాఖ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆఫీసులో వినతిపత్రం అందజేయడం జరిగింది మాట్లాడడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతిథి ఆస్పత్రిలో గత సంవత్సర కాలంగా వేతనాలు సరైన టైంలో ఇవ్వకుండా కాలయాపన చేస్తూ గత ఐదు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని అన్నారు వేతనాలు లోకల్ సమస్యలపై ఆస్పత్రి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లిన అసభ్యంగా దూషిస్తూ బెదిరింపులకు పాల్పడడం జరిగిందని మహిళలని చూడకుండా మందిలో దూర్భాషలాడుతూ వేధింపులకు పాల్పడడం జరిగిందని అన్నారు గత రెండు రోజుల క్రితం స్థానిక పోలీస్ స్టేషన్లో చర్చలు జరిగిన యజమాన్యం నాలుగు విడతలుగా ఇస్తామని తెలిపిన మరలా అసభ్యత మాటలు మాట్లాడుతూ కురిచేయడం చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బండ స్వామి, డాక్టర్లు యుగేందర్ సంతోష్ హరిశంకర్ రాజు జమీర్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



తొలిఅడుగు, ధర్మపురి ప్రతినిధి, ఏప్రిల్ 19 : వెల్గటూర్ మండలం స్తంభంపెల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ లో భాగంగా స్తంభంపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో నిర్వహించిన శ్రమదానం కార్యక్రమంలో మండల నాయకులతో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా రాజ్యాంగం ప్రాముఖ్యతను దాన్ని యొక్క ఫలాలను అందరికీ అందించాలనే ఉద్దేశంతో రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ లో భాగంగా రెండు రోజుల సర్వోదయ సంకల్ప శిబిరం మరియు శ్రమదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని,బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఎంతో మంది పోరాటం చేసి దేశానికి స్వాతంత్రం తీసుకురావడం జరిగిందని దేశంలో ఉన్న అన్ని వర్గాల వారికి సమన్యయం చేకూర్చే విధంగా బి.ఆర్ అంబేద్కర్ గారు రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గోసపడుతున్న రైతన్న

**- అన్నం పెట్టే రైతన్న అల్లాడుతున్నాడు**
**- 24 గంటల లోపు ప్రజాప్రతినిధులు**
**- అధికారులుస్పందించి రైతుకు సాగునీరు అందించాలి. 3 రోజులు. లేనియెడల......రైతన్న కొరకు స్వీయ నిర్బంధ ఆమరణ దీక్షకు సిద్ధం.**
**- ప్రజలే మొదట ముఖ్యం తరువాతే పార్టీ సాగర్ కాంగ్రెస్ నాయకులు.**

తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 19 : జిల్లా ఇంఛార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి , కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి.సంజయ్ , శాసనసభ్యులు కౌశిక్ రెడ్డి , అధికార యంత్రాంగం , అధికార పార్టీ నియోజక వర్గ ఇంఛార్జి వెంటనే రైతుల కోసం స్పందించాలి.

...రైతు కంట కన్నీరు ఇంకిపోతే తిరుగుబాటు తప్పదు.

ప్రజలకు అన్నివిధాలుగా అండగా ఉంటాను అని ప్రకటించిన ఇంఛార్జి మంత్రి కానీ , కేంద్ర సహాయ మంత్రి కానీ , శాసనసభ్యుడు కానీ , అధికార పార్టీ నియోజవర్గ ఇంఛార్జి మీకందరికీ రైతన్నకు అండగా ఉండే అవసరం ఉంది. హుజురాబాద్ నియోజవర్గంలోని జమ్మికుంట, ఇళ్ళంతకుంట, మిగితా 3 మండలాల పరిధిలో నోటికాడికి వచ్చిన వరి , మొక్కజొన్న పంటల కు సరిపడా నీరు లేక బీళ్లు బారుతున్నాయి.

ఆరుగాలం కష్టించి పండిస్తున్న రైతన్నల బాధలను పట్టించుకోక పోవడం వలనహుజురాబాద్ నియోకవర్గంలోని 5 మండలాల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కాకతీయ కెనాల్ దిగువన ఉన్నహుజరాబాద్ నియోకవర్గంలోనిడి బి ఎం - 15 , 16 , 17 , 18 కాలువల కింద కెనాల్ సాగునీరు ను నమ్ముకొని పంటలు వేసుకున్న రైతులు పెట్టిన పెట్టుబడులు అవిరవుతాయా , పంటలకు నీరు లేక కళ్ళ ముందు బీళ్లు గామారడంతో రైతుల కళ్ళ ల్లోకంటనీరు ఇంకిపోతోంది.

రైతులు పరిస్థితి ఘోరంగా ఉన్నా నాయకులు , అధికారులు పంటలపై సమాలోచనలు చేయడంలేదని,సుమారు 600 ఎకరాలలో వరి పంట , 400 ఎకరాలలో మొక్కజొన్న పంట పాలు తాగుతూ , గొలుసుపంచుతున్న పంటలుచేతికి వచ్చే ఈ తరుణం లో " 2 తడులు పంటలకు " అందితే ...వందలాది కోట్ల రూపాయల పంటలు చేతికి వచ్చే అవకాశం ఉండేది. కాకతీయ కెనాల్ బంద్ చేసే ముందు అదనంగా మరో 3 రోజులు ఈ జిల్లా ఇంఛార్జి మంత్రి గాని , స్థానిక ఎమ్మెల్యే గాని , జిల్లా కలెక్టర్ కానీ , ఇరిగేషన్ శాఖ అధికారులు కాని ఎందుకు 3 రోజులు నీళ్ళు ఇవ్వలేక పోయారో ...

ఎన్నికలకు ముందు డ్యాం లలోనీరు ఇప్పుడు ఉన్న స్థాయి కంటే ఇంకా కింది స్థాయికి పోయినా ఆనాడు అడగకముందే నీరు ఇచ్చిన నాయకులు , ఈ రోజు కళ్ళముందే చేతికొచ్చిన పంటలు మాడి మసవుతుంటే ... పట్టించుకోవడం లేదని రైతులుతీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఖమ్మం జిల్లా నేతలు వారి అవసరాల కు మించి , ఇష్టమున్నట్లు ఇబ్బడి ముబ్బడిగా కెనాల్ ద్వారా నీరు తీసుకెళ్లినట్లు సమాచారం. ఇంఛార్జి మంత్రి , పార్లమెంట్ సభ్యుడు , నియోజకవర్గ శాసనసభ్యుడు ,అధికార యంత్రాంగం , అధికార పార్టీ నియోజక వర్గ ఇంఛార్జి అందరూ ఉన్నా కానీ నోటికి వచ్చిన పంటలు నేల పాలు కావడం పై రైతులు బోరున విలపిస్తున్నారు. 3 రోజులు కెనాల్ కాలువ వదిలితే బాగుండు అని చేతులెత్తి నమస్కతీస్తున్నారు. రానున్న స్థానిక ఎన్నికలలో రాజకీయ పార్టీల నాయకులు ఓట్ల కోసం గ్రామాలకు వెళితే రైతుల ఆగ్రహం ఎలా ఉంటుందో ఊహించడం కష్టమే. ఇప్పటికైనా వెంటనే24 గంటల లోపు ఇంఛార్జి మంత్రి , పార్లమెంట్ సభ్యుడు , శాసనసభ్యుడు , జిల్లా కలెక్టర్ , అధికార యంత్రాంగం , అధికారపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి రైతుల పరిస్థితి అఘోర పరిస్థితి కాకముందే 3 రోజులు సాగునీరు అందించేందుకు కృషి చేస్తారని ఆశిస్తున్నాం.

# అమ్మ ఫౌండేషన్ తో చేతులు కలుపుదాం రండి

**– నవ సమాజాన్ని నిర్మిద్దాం**

తొలిఅడుగు, జనగామ, ఏప్రిల్ 19 : ముఖ్యంగా నేను మిగిలిపోయిన ఆహారం గురించి చెప్పాలి అనుకుంటున్నా మిత్రులారా కొంతమంది మిగిలిపోయిన ఆహారం మిగిలిపోయింది అని నాకు రాత్రి 10 12 గంటలకి ఫోన్ చేస్తా ఉన్నారు ఆ టైంలో మేము ఎక్కడ పంచాలి మీరే చెప్పండి మాకు మిగిలిపోయిన ఆహారం కోసం ఓమ్ని వ్యాన్ఉండే అది ఇప్పుడు రిపేర్ లో ఉంది దాని వల్ల కూడా మేము సర్వీస్ చేయలేకపోతున్నాం నేను చాలామందిని అడిగాను మళ్ళీ సర్వీస్ చేయడానికి కానీ ఎవరు ముందుకు రాలేదు దయచేసి మమ్మల్ని అర్థం చేసుకుంటారని కోరుకుంటున్నాను

సమాజ సేవ మీరు కూడా చేయొచ్చు

మానవత్వం ఉన్న మనిషి ఎవవారు ఆయన చేయొచ్చు

ఆకలితో అలమటించినా వారికి అన్నదానం చేయొచ్చు

పకృతి ప్రేమికుడు అయితే

చెట్లని నాటొొచ్చు

అత్యవసరమయ్యేది ప్రతి ఒక్కరికి రక్తం

ఆ రక్తం నీ ఒంట్లో ఉంటే అది కూడా దానం చేయొచ్చు

మీరు చేసే ఫంక్షన్ లో ఆహారం మిగిలితే వృధా చేయొద్దు అనుకుంటే

మీ ఊర్లో ఎక్కడో ఒక దగ్గర నివసించే నీరు పేదళ్లు గుడిసెలో జీవించే వాళ్ళు ఉంటారు వాళ్లకి ఆహారాన్ని తీసుకుని పంచవోచు

అదికాకుండా కొంతమంది ఎలా ఉన్నారంటే ఆ సమాజసేవకులు మీరు ఉన్నారు కదా అంటే మేమున్న మా వంతు ప్రయత్నం మేము చేస్తాము మీరు కూడా చేయాలి కదా మీరు మారలి కదా రక్తం అవసరం ఉన్నప్పుడు మీకు కావాలి మీరైతే రక్తదానం చేయరు మంచి గాలి కావాలి చెట్లను అయితే పెంచారు మిగిలిపోయిన ఆహారాన్ని కూడా పేరు కోరుకునే వ్యక్తులు మీరు మీ దగ్గర మీ ప్రాంతంలో ఉన్న పేద వాళ్ళ దగ్గరకి వెళ్లి పంచొొచ్చు ఎందుకు పంచరు

ఎవరో ఒకరు గుర్తుతెలియని వ్యక్తి కింద పడిపోతే హాస్పటల్ తీసుకపోవచ్చు మానవ నైజం అది

వేసవికాలంలో కనీసానికి మూగజీవాలకి నీరు ఆహారం అందించాలని ప్రతి ఒక్కరికి ఉంటది కానీ ఎవరు చేయరు

అవయవం దానం చేయాలి అని తెలుసు ఈ శరీరం మట్టిలో కలిస్తే ఏమొస్తది అని కూడా తెలుసు కానీ ఎవ్వరూ చేయరు

నేత్రదానం చేయాలి కొంతమందికైనా చూపునియ్యాలి చాలామంది చూపు లేకుండా ఇబ్బంది పడుతున్నారని తెలుసు కానీ ఎవ్వరూ నేత్రదానం చేయరు

కానీ సమాజ సేవకులు చేయాలి మేము చూస్తా ఉంటాం మేము మారం మేము ఇంతే అంటే ఎంతకానీ చైతన్యం తీసుకురావాలి. సమాజ సేవకులు ఉండడం వల్లనే ఇప్పటివరకు పేదరికం రూపుమాపడానికి వాళ్లంతా వివిధ ప్రాంతాలలో ప్రయత్నం చేస్తూనే ఉన్నారు

గవర్నమెంట్ స్కూల్ లలో చదువుకుంటారు కానీ ఏమన్నా చేయాలి అనే ఆలోచన చెయ్యరు

గవర్నమెంట్ స్కూల్లో వసతులు బాగా లేకపోతే బాధ్యత వహించారు

సమాజసేవ అంటే ఒక బాధ్యతతో కూడుకున్నది మానవత్వంతో కూడుకున్నది

మానవత్వం ఉన్న మనుషులు అతి కొద్ది మంది మాత్రమే ఉన్నరు మీ పుట్టినరోజు పెళ్లిరోజులను మీ మీ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం మీ అభిమానుల హీరోల పుట్టినరోజు సందర్భంగా కేకులు బాంబులు, పాలాభిషేకలు ఫ్లెక్సీలు వృధా ఖర్చులు చేయకుండా వాటి ఖర్చుని మీ ప్రాంతంలో రైల్వే స్టేషన్ బస్టాండ్లలో రోడ్ సైడ్ జీవిస్తున్న కొంతమంది ఆకలి తీర్చొచ్చు అనాధలకి నిలువ నీడ లేని వాళ్ళకి అనాధ పిల్లలకి వృద్ధుల ఆశ్రమాలకి నిరుపేదలకి గుడిసెలలో నివసిస్తున్న వారికి కూడా సహాయం చేయొచ్చు ఆకలి చావులేని భారతదేశాన్ని నిర్మిద్దాం రండి నవ సమాజాన్ని రండి సమాజసేవ అంటే ఏదో ఒక రోజు చేసి వదిలేయడం కాదు అది నిరంతరం ప్రక్రియ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయాన్ని ముందుకు తీసుకెళుతున్న దాతలకి మరియు నిరంతరం ప్రతి అక్షరాన్నిరాస్తున్న పత్రిక మిత్రులకి ప్రత్యేక ధన్యవాదాలు సమాజ సేవ చేస్తున్న మా టీం సభ్యులకి రుణపడి ఉంటాం చేయాలని ఆలోచన ఉంటే మాతో చేతులు కలపండి

అమ్మ ఫౌండేషన్ తెలంగాణ



వ్యవస్థాపకుడు మంతెన మణికుమార్

ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజ్

# ఉపాధి పర్యటనలు నాగినే నిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో ఉపాధి పనుల పరిశీలన


తొలిఅడుగు – ఏప్రిల్ 19 : తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనిని పూర్తిగా లేకుండా చేయాలనే కుట్రతో కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఉపాధి పనిని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉపాధి కార్మికుల పైన ఉందని అన్నారు మంచినీళ్ల గాని టెంట్లు మెడికల్ కిట్టు ఆటో చార్జీలు గడ్డ పలుకులు తట్టలకు ఎటువంటి సంబంధించినవి ఇవ్వట్లేదని అదేవిధంగా 300 రూపాయలు వేతనం పడేవిధంగా ఇవ్వాలని ఇవ్వకపోతే పెద్ద ఎత్తున బూర్గంపాడు మండల కేంద్రంలో ధర్నా చేస్తామని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అరు గ్యారెంటీల్ని అమలు చేయలేదని గ్యారంటీలు ప్రజలకి అందట్లేదని అందుకు పెద్ద ఎత్తున సమస్యల పైన కార్యక్రమాన్ని తీసుకుంటామని అన్నారు ఆత్మీయ భరోసా మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ రైతు భరోసా కొత్త రేషన్ కార్డులు ప్రభుత్వం పెంచిన పెంచిన గాని ఏమి ప్రజలకి అందట్లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు అబిదా మండల కార్యదర్శి భయ్యా రాము జట్ల సీతయ్య ఏడుకొండలు వెంకట నరసమ్మ సాయమ్మ అలివేలు నరసింహారావు ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.





# సెల్ టవర్ నిర్మాణం పై రగడ





తొలిఅడుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 19 : రేడియేషన్ బాధలు మేము పడలేము భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక తాళ్ల గొమ్మురు ఓ ఇంటిపై నిర్మిస్తున్న సెల్ టవర్ పై వివాదం స్థానికుల మాటలను లెక్కచేయకుండా సెల్ టవర్ నిర్మాణం పనులు ఇంటి యజమాని చేపిస్తున్నారంటూ సెల్ టవర్ నిర్మాణం పనులు ఆపేటందుకు పూనుకున్న మహిళలు నాలుగు అంతస్తుల భవనం నిర్మించడానికి పర్మిషన్ లేకున్నా దానిపై సెల్ టవర్ నిర్మించేటందుకు పర్మిషన్ ఎవరిచ్చారు అంటూ ప్రశ్నిస్తున్న స్థానిక వాసులు..

# బిఆర్ఎస్ మండల పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశం







తొలి అడుగు, యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ ఏప్రిల్ : 19 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ ఆవరణలో ఈ 27న వరంగల్ లో నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ సమావేశానికి కార్యకర్తలను అధిక సంఖ్యలో హాజరు పరచాలని ఉద్దేశంతో మండలంలోని గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం రోజు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు సుజల దాత పైళ్ళ శేఖర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ గతంలో జరిగిన పొరపాట్లను మళ్లీ మళ్ళీ పునరావృతం కాకుండా గ్రామంలోని ప్రతీ కార్యకర్తలను కలుపుకొని ఈ సన్నాహక సమావేశానికి హాజరయ్యే విధంగా గ్రామ అధ్యక్ష కార్యదర్శులు కార్యకర్తలను తరలించే విధంగా కృషి చేయాలని ఆయన అన్నారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న మనము ప్రతి ఒక్కరికి ప్రతి పథకం అందే విధంగా ప్రతి గ్రామంలో ప్రతి కార్యకర్త కృషి చేశారని ఆయన అన్నారు. 27న జరుగు ప్రతి సంవత్సరం విజయవంతం చేయాలని మండల నాయకులు కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. మండలంలోని ప్రతి గ్రామం లో ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటానని ఆయన అన్నారు. మాజీ జెడ్పిటిసి మొగుళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమితి అధికారంలో ఉన్న పది సంవత్సరాల కాలంలో రైతులకు బడుగు బలహీన వర్గాల నిరుపేద కుటుంబాలకు అందించవలసిన పథకాలను ప్రతి ఒక్కరికి అందే విధంగా కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రభుత్వం అధికారంలో ఉన్నన్ని రోజులు ఈ పథకాలను ప్రతి ఒక్కరికి అమలు అయ్యే విధంగా చూశారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 15 నెలలు లోనే వారు అమలు చేసే పథకాలు చూసి ప్రజలు ప్రభుత్వంపై పాలనపై విసుగు చెందారని గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ పాలనలో బడుగు బలహీన వర్గాలు ప్రజలకు ఎంతో మేలు జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జానీ అప్రోజ్, పిఎసిఎస్ చైర్మన్ సుర్కంటి వెంకట్ రెడ్డి, మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ కుమార్, రెడ్డి, మాజీ ఎంపీటీసీ పలుసం రమేష్, జిల్లా నాయకులు కొమిరెల్లి సంజీవరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు దేగల పాండరి, పడమటి మమతా నరేందర్ రెడ్డి, మద్దెల మంజుల, పసల అన్న మేరీ,అయిటిపాముల ప్రభాకర్, పలుసం రాజు, ఎడవల్లి శాంతి కుమార్, కూనపూరి స్వర్ణలత, వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు మాజీ సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు ఎంపీటీసీ లు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని ఈనెల 27న వరంగల్ లో జరుగు రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని గ్రామంలోని బిఆర్ఎస్ ప్రతి కార్యకర్తని మహాసభకు హాజరయే విధముగా చూడాలని వారు కోరారు.

## స్వచ్ఛ హుజురాబాద్ గా మార్చాలి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 19 : హుజురాబాద్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రాంగా ఉంచుతూ స్వచ్ఛ హుజురాబాద్ గా మార్చాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సూచించారు. శనివారం హుజరాబాద్ లోని సాయి రూప గార్డెన్లో ఏర్పాటుచేసిన స్వచ్ఛ ఎక్సిబిషన్ కార్యక్రమంలో మాట్లాడారు. హుజరాబాద్ లోని 30 వార్డులను అందంగా తీర్చిదిద్దాలని అన్నారు. అలాగే ప్రజలు కూడా స్వచ్ఛ హుజురాబాద్ కోసం సహకరించాలని అన్నారు. చెత్తను సాధ్యమైనంతవరకు బయట వేయకుండా మున్సిపల్ సిబ్బందికి అప్పగించి తమ పరిసరాలతో పాటు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. అధికారులు కూడా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. అనంతరం పట్టణంలోని వివిధ పాఠశాల విద్యార్థుల సైన్ స్వేర్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, మాజీ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ ఎడవల్లి కొండల్ రెడ్డి, ఎంవిఐ కంచే వేణు, ఇంచార్జ్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు, మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, అధికారులు కిషన్ రావు, అనిత, అశ్విని గాంధీ, రాజు, రమేష్, అనిల్, కుమార్, సుధీర్, ఫైర్ సిబ్బంది, బీఆర్ఎస్ నాయకులతో పాటు పాఠశాలల విద్యార్థులు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతుల భూములకు భరోసా భూ భారతి

తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 19 : " అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి " రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూభారతి చట్టమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం)-2025 పై శనివారం హుజురాబాద్ లోని సిటీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ%ిౌ% ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా లభించునుందని అన్నారు. రాష్ట్రంలోని 4 మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని, తదుపరి భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు.ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదని అన్నారు. భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వుల పై ఏవైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టాలు ప్రకారం అప్పిలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు.గతంలో తహసిల్దారు పరిష్కరించే చిన్న చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని, వేల సంఖ్యలో దరఖాస్తులు రావడం వల్ల పరిష్కరించడంలో జాప్యం జరిగేదని తెలిపారు. భూభారతి ద్వారా కింది స్థాయి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని దీనివల్ల భూమికి సంబంధించిన చిన్న సమస్యలు మండల స్థాయిలోని సత్వరం పరిష్కారం అవుతాయని తెలిపారు.ధరణిలో భూ సమస్యలపై దరఖాస్తు చేసుకునేందుకు 33 మాడ్యూల్స్ పొందుపరచాలని, దీనివల్ల ఏ సమస్యకు ఏ మాడ్యూల్ లో దరఖాస్తు చేయాలో అర్థం కాకుండా ఉండేదని అన్నారు. భూభారతిలో 4 మాడ్యూల్స్ మాత్రమే ఉండి సులభమైన దరఖాస్తు ప్రక్రియ ఉంటుందని తెలిపారు. ధరణిలో సవరణకు, సమస్యల పరిష్కారానికి, కింది స్థాయి అధికారులకు ఎటువంటి అధికారాలు లేనందున వేల సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్ లో ఉండేవని, ఆరు నెలల క్రితం అధికారాలు విభజించడం ద్వారా సమస్యలు త్వరగా పరిష్కారం అవుతున్నాయని అన్నారు.భూములకు సంబంధించిన అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం దొరికిందని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణిలో ఇలాంటి ఆకాశము లేదని తెలిపారు. భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ఎంతోమంది మేధావులు, అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు.









హుజురాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్ మాట్లాడుతూ.. భూభారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే భూభారతిలో మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, తహసీల్దార్ కనకయ్య, రెవిన్యూ, వ్యవసాయ, పంచాయతీ అధికారులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు







తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 19 : హుజురాబాద్: హుజురాబాద్ మండలంలోని రంగాపూర్ కల్వరి టెంపుల్ లో చర్చి ఫాదర్ రెవ. డాక్టర్ పి.ఆర్ నెల్సన్ ఆధ్వర్యంలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు జరిగాయి. యేసు మరణించిన రోజును ప్రపంచమంతా గుడ్ ఫ్రైడే ఆరాదనలు జరుపుకుంటారు. ఈ వేడుకల్లో యేసు సిలువపై పలికిన 7 మాటలను సంఘ సభ్యులు బోదిస్తారన్నారు. 1)బండ ప్రియాంక 2) బండ మాధవి 3)బొడ్డు హర్షవర్ధన్ 4)బండ స్నేహ 5)శనిగరపు ప్రవీణ 6) తిరుగమల్ల కవిత 7) కూచన విష్ణువర్ధన్ లు బోదించారు. 40 రోజుల ఉపవాసం దినముల దీక్ష విరమణలో భాగంగా మాడుగుల ఆశీర్వాదం స్నేహితుడు సురేష్ సుజాత దంపతులు ఫ్రూట్స్ ను, నెల్సన్ పాస్టర్ కుటుంబం నుండి ఎగ్ పప్స్, బండ రమేష్ మాధవి దంపతుల నుండి జ్యూస్ ను సంఘ సభ్యులందరికి అందించారు. ఫాదర్ నెల్సన్ గుడ్ ఫ్రైడే ప్రత్యేక సందేశాన్ని అందించారు. సంఘ క్వయర్ పాటలతో సంఘసభ్యులు కన్నీటితో క్రీస్తును ఆరాధించారు. ఫాధర్ దంపతులు అందరికి ప్రత్యేక ప్రార్తనలు చేశారు.

## మొన్న త్రిల్ అయినా సారు... నేడు అటెండర్ హుషారు..

- పెద్ద సారు బాటలోనే... ఆఫీస్ అటెండర్..
- నిన్న సారు కారు రీఛార్జ్.. నేడు అటెండర్ ద్విచక్ర వాహనం రీఛార్జ్..
- బిల్లు ప్రభుత్వానికి.. ఖుషి అధికారులకు అటెండర్లకు..
- తీరుమారని షాద్ నగర్ పట్టణ ఇరిగేషన్ కార్యాలయం సిబ్బంది..



తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్ : రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం లో నియోజకవర్గ కేంద్రంలో నీటిపారుదల శాఖ అధికారుల మరియు అటెండర్ ల పరిస్థితి అడ్డు అదుపు లేకుండా పోతుంది. ప్రభుత్వ అధికారుల మే కదా ఏం చేసినా చెల్లుతుందని అహంకారపూరిత ధోరణితో ప్రభుత్వ ఖజానాకు గండి పెట్టే విధంగా విద్యుత్తు చౌర్యం చేయడం చూసేవారికి వింత గొలిపే విధంగా కొనసాగుతుంది. మొన్న నీటిపారుదల శాఖకు సంబంధించిన ఒక అధికారి తనకు సంబంధించిన ఒక ఎలక్ట్రికల్ కారును రీఛార్జ్ చేసిన విషయాన్ని బిల్లు ప్రభుత్వానికి థ్రిల్లు సార్ కు అనే శీర్షిక పట్టణంలోని వివిధ సోషల్ మీడియాలో హల్చల్ కాగా, దానికి నేనేం తక్కువ తిన్నానా అంటూ ఈరోజు అదే కార్యాలయానికి సంబంధించిన ఒక అటెండర్, సారు థ్రిల్లు తన థ్రిల్లుగా ఫీల్ అవుతూ తన ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహనానికి ఆఫీసుకు సంబంధించిన కరెంటును వాడుకొని రీచార్జ్ చేయడం చాలా గమనార్హమైన విషయం. ఇప్పటికైనా అధికారులు స్పందించి వారిపై చర్యలు తీసుకుని ప్రభుత్వ ఖజానాకు గండి పెట్టే వారిని గుర్తించి వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## చౌదర్ గూడ మండలం బీసీ సేన మహిళ అధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో సమావేశం

- జిల్లేడు గ్రామ అధ్యక్ష కార్య వర్గ కమిటీ ఎన్నిక
- అధ్యక్షురాలుగా కావలి సంధ్య, ఉపధ్యక్షురాలుగా భాగ్య, ప్రధాన కార్యదర్శి ఇ.శశికళ







తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్ : రంగారెడ్డి జిల్లా జిల్లెడ్ చౌదర్ గూడ మండలం బీసీ సేన మహిళ అధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా నియోజకవర్గం కార్యవర్గ సభ్యులు షాద్నగర్ నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలు బాస వరలక్ష్మి ఫరూఖ్ నగర్ మండలం అధ్యక్షులు మేకల వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లేడు గ్రామ అధ్యక్ష కార్య వర్గ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షురాలుగా కావలి సంధ్య ఉపధ్యక్షురాలుగా భాగ్య, ప్రధాన కార్యదర్శి ఇ.శశికళ మరో పది మంది మహిళలను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శాలువాలతో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీని ఉద్దేశించి నియోజకవర్గ అధ్యక్షురాలు బాస వరలక్ష్మి మాట్లాడుతూ జిల్లేడు గ్రామంలొ మండల అధ్యక్షురాలు జయశ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన కమిటీ ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేసారు మహిళలు బీసీ సేన పట్ల చూపిస్తున్న ఆదరణ ఎంతో సంతోషన్ని ఇచ్చింది. బీసీ లు కులాలకు అతీతంగా పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలియచేసారు. ఈ కార్యక్రమానికి సహకరించిన బేక్కేమ్ శశిధర్, ఏళేశ్వర్ కావలి దేవేందర్ మీడిగడ్డ అంజిలయ్య, పొట్టి అనిల్ కుమార్ చించేడు మల్లేష్ మొగలి యాదగిరి పాల్గొన్నారు.

## నిర్లక్ష్యం వీడి... మున్సిపాలిటీ అభివృద్ధిపై దృష్టి సారించండి... ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**కొత్తూరు మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశంలో సమస్యల పట్ల అలసత్వం ప్రదర్శించవద్దని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే**



తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్ : నేడు కొత్తూరు మున్సిపాలిట్ బడ్జెట్ మరియు సర్వసభ్య సమావేశం సందర్భంగా నిర్లక్ష్యం వీడి కొత్తూరు మున్సిపాలిటీ అభివృద్ధిపై దృష్టి సారించాలని షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అధికారులను ఆదేశించారు. సర్వ సభ్య సమావేశం లో ఎమ్మెల్యే మాట్లాడుతూ...మున్సిపాలిటీ అభివృద్ధే ఏకైక లక్ష్యం అని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకుందామని కోరారు. బేధాభిప్రాయాలకు తావు ఇవ్వకుండా కలిసి కట్టుగా మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. గతంలో కోట్లాది రూపాయల నిధులు మంజూరి అయినట్లు పేపర్ పై చూపించారు...కానీ పనులను ఆచరణలో మాత్రం పెట్టలేదు అని తెలిపారు. అందరం కలిసి కొత్తూర్ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీ గా తయారు చేసుకోవటంలో భాగంగా మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ ను తయారు చేసుకుందామని పిలుపునిచ్చారు. ప్రతి మున్సిపాలిటీ సిబ్బందిని సమన్వయం చేస్తూ వార్డుల్లో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరించాలని కమిషనర్ ను ఆదేశించారు.

## జనగామ నేడు జరిగిన "రన్ ఫర్ జీసస్" కార్యక్రమం



తొలిఅడిగు, జనగామ, ఏప్రిల్ 19 : జనగామ నేడు జరిగిన "రన్ ఫర్ జీసస్" కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొనడం మరియు నా స్థాయికి అనుగుణంగా సహాయాన్ని అందించడంలో భాగస్వామ్యం కావడం నాకు ఆనందంగా ఉంది. ఈ సేవా కార్యక్రమానికి జీవన్ గ్రీన్ హెవెన్ సొసైటీ తరఫున చైర్మన్ దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ తమ మద్దతు అందించినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నాము. మన సమాజంలో ప్రేమ, సేవ, శాంతి విస్తరించాలనే మహత్తర లక్ష్యానికి మద్దతుగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను. ఈ ప్రోగ్రాం లో పాల్గొన్న జాన్ పాస్టర్ , రాజ్ కుమార్ రోడ్రిక్స్ ,దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ , డాక్టర్ ప్రీతి దయాల్ , బొట్ల శ్రీను , పానుగంటి ప్రవీణ్ కుమార్ , మరియు చాలామంది ఇతర పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## పగిడేరు శాంతినగర్ చెరువు అలుగు ప్రాంతాన్ని పరిశీలించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



తొలిఅడుగు,మణుగూరు ఏప్రిల్ 19: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం పగిడేరు గ్రామపంచాయతీ పరిధిలో గల సుమారు 4000 ఎకరాల ఆయకట్టు సామర్థ్యం గల అత్యంత పురాతన ఊర చెరువు వర్షాకాలంలో చెరువు నుండి వరద నీరు అలుగు గుండా శాంతినగర్ మరియు మాలపల్లి గ్రామాల్లో సుమారు 50 ఇండ్లు మరియు 200 ఎకరాల పంట నష్టం జరుగుతుంది. అట్టి సమస్యకు శాశ్వత పరిష్కరించడానికి ఇరిగేషన్ శాఖ అధికారులతో అలుగు ప్రాంతాన్ని పర్యవేక్షించిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు.ఈ సందర్భంగా గ్రామస్తులతో వారు మాట్లాడుతూ ఉర చెరువు వరద అలుగు వల్ల దిగువన ఉన్న ఇండ్లు పొలాలు దెబ్బతినకుండా అలుగు మార్పిడి చేయడం జరుగుతుందని త్వరలో అధికారుల ద్వారా పూర్తి నివేదికను తెప్పించుకొని శాశ్వత పరిష్కారం చేయడం జరుగుతుంది హామీ ఇచ్చిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు,ఇరిగేషన్ అధికారులు,మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిరినకి నవీన్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అడ్మిషన్లపై చర్యలు తీసుకోవాలి

- ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్
- విద్య హక్కు చట్టాన్ని అమలు చేయాలి
- ముందస్తు అడ్మిషన్లు నిర్వహించే విద్యాసంస్థలపై చర్యలు ఏవి?
- ఏఐఎస్ఎఫ్

తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్ : రాష్ట్రంలో ఇంకా విద్యా సంవత్సరం పూర్తి కాకుండానే ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్స్ లో ఇంటర్మీడియట్ కళాశాలలు 2025 -2026 విద్యా సంవత్సరానికి ముందస్తు అడ్మిషన్ నిర్వహిస్తున్న అధికారులు మాత్రం మొద్దు నిద్ర వీడటం లేదని ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ అన్నారు. ఆకాష్ నాయక్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కొన్ని ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్స్ , మరియు ఇంటర్మీడియట్ కళాశాలలో అప్పుడే అడ్మిషన్ పూర్తయినట్టు ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు చెప్పడం బాధాకరమన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు రంగురంగు బ్రోచర్లు తో ప్రచారం చేస్తూ తమ కళాశాల తమ పాఠశాలలోనే చేరాలంటూ

పిఆర్వోలు ప్రచారం నిర్వహిస్తున్నారన్నారు ప్రైవేట్ కార్పొరేట్ కళాశాల పాఠశాలల్లో ముందస్తు అడ్మిషన్ చేసే ఫీజులో రాయితీ కల్పిస్తామంటూ విద్యార్థుల తల్లిదండ్రులను మాయమాటలతో బురిడీ కొట్టిస్తున్నారని ఆయన విమర్శించారు. ఫీజుల పేరుతో వసూలు దండయాత్ర కొనసాగిస్తున్నారన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో పుట్టగొడుగుల పుట్టకొస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలు, పాఠశాలలను నియంత్రించడంలో ప్రభుత్వాలు , ప్రభుత్వ అధికారులు గాని ద్వంద్వ వైఖరిని ప్రదర్శిస్తున్నాయన్నారు. విద్యను సంతలో సరుకుగా మార్చేశాయని అడ్మిషన్ తీసుకోవాలంటే డొనేషన్లకు, బుక్స్ కు సపరేటు, యూనిఫామ్కు సపరేట్ అని ఐఐటి పౌండేషన్ సపరేట్ సపరేట్ అని ఇలా రకరకాల బ్రోచర్స్ లో లేని పేర్లతోనే అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నా ప్రభుత్వం మాత్రం చోద్యం చూస్తుందే తప్ప ఫీజులు నియంత్రించడంలో విఫలమైందన్నారు. తల్లిదండ్రులు కార్పొరేట్ మోజులో ప్రైవేట్ విద్యా సంస్థలకు కాసులు వసూలకు అవకాశంగా మారిందన్నారు. ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి అక్రమ వసూళ్లకు తెరలేపుతున్నారని అన్నారు. విద్య హక్కు చట్టం సెక్షన్ 6 నిబంధనలో ప్రకారం అడ్మిషన్ జరగాలి సెక్షన్ 11 ప్రకారం ప్రైవేట్ యాజమాన్యాలు గవర్నింగ్ బాడీ నిర్ణయించే పీజు కంటే ఎక్కువ వసూలు చేయకూడదని ప్రభుత్వ నిబంధనలు



ఉన్నా ఆ నిబంధన ప్రకారం విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్న ఫీజులు వివరాలను నోటీసు బోర్డులో పెట్టాలని అన్నారు. ఇంటర్నేషనల్ స్కూల్స్ పేర్లతో విద్యార్థి విద్యార్థి తల్లిదండ్రులను మోసం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి ముందస్తుగా అడ్మిషన్స్ నిర్వహించే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

## అధికారుల నిర్లక్ష్యం వల్లే ఏడు కోట్ల హెచ్ఎండిఏ నిధులు వాపస్..


- వాపస్ వెళ్లిన నిధులను తిరిగి తేవాల్సిన బాధ్యత అధికారులదే..
- త్రాగునీటి విషయంలో అలసత్వం వహించకూడదు..
- ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి..
- పురపాలక సంఘం కార్యాలయం కొత్తూరులో సాధారణ మరియు బడ్జెట్ సమావేశం..




తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్ : గత బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను వివిధ పనుల రూపంలో పూర్తి చేయుటలో అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనబడుతుందని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అధికారుల నిర్లక్ష్య దోరనిపై మండిపడ్డారు. ఈరోజు కొత్తూరు పురపాలక సంఘం కార్యాలయంలో చైర్ పర్సన్ బాదుక లావణ్య దేవేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన 2025-2026 ఆర్థిక సంవత్సరమునకు ప్రత్యేక బడ్జెట్ సమావేశము మరియు సాధారణ సమావేశముకు హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హెచ్ఎండిఏ నిధుల నుండి 10 కోట్ల నిధులు మంజూరు కాగా అందులో కేవలం మూడు కోట్ల నిధులకు సంబంధించిన పనులను మాత్రమే పూర్తిచేసి ఏడు కోట్లకు సంబంధించిన పనులను పూర్తి చేయటంలో అధికారులుగా పూర్తిగా నిర్లక్ష్యం వహించి ఏడు కోట్ల నిధులు వాపస్ పోవటానికి కారణమయ్యారు. అంతేకాకుండా వాపసుపోయిన ఏడు కోట్ల హెచ్ఎండిఏ నిధులను తిరిగి ఏ విధంగా తీసుకురావల్లో వాటిని తిరిగి తీసుకొచ్చి గతంలో ఏ పనుల కోసమైతే తీర్మానాలు చేశారు అదే పనులకు నిధులను కేటాయించి అభివృద్ధికి పాటుపడాలని అధికారులకు సూచించారు. అంతేకాకుండా మున్సిపాలిటీ పరిధిలోని కౌన్సిలర్లకు ప్రోటోకాల్ సమస్య ఉందని మున్సిపాలిటీలో ఏ వార్డులో ఏంపని జరిగినా ప్రతి కౌన్సిలర్లకు సమాచారాని తప్పని సరిగా ఇవ్వాలని సూచించారు. అంతేకాకుండా వచ్చే రెండు మూడు మాసాలు మున్సిపాలిటీలో ఎటువంటి నీటి సమస్య రాకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసి ప్రజల త్రాగునీటి అవసరాలను తీర్చాలని అధికారులకు సూచిస్తూ ప్రతి కౌన్సిలర్ కు ఉన్న ప్రత్యేక విధులతో తమ వార్డులో అభివృద్ధి కొరకు నిధులను పొందే హక్కు ఉందని కన్సిలర్స్ కి సూచన చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ బాల్ రాజు, వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్లు మాధవి గోపాల్ గౌడ్,చంద్రకళ రాజేందర్ గౌడ్, కోస్గి శ్రీను, సోమ్లా నాయక్,అనిత శ్రీనివాస్ గౌడ్,హెమావతి, జయమ్మ, మాదారం నర్సిములు గౌడ్, ప్రసన్న యాదయ్య,కరుణశ్రీ మరియు పురపాలక సంఘం అధికారులు తదితరులు హాజరైనారు..

# వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**– ఎమ్మెల్యే పాయంకి ఘన స్వాగతం పలికిన ప్రభుత్వ అధికారులు, శివలింగాపురం గ్రామ ప్రజలు**



తొలిఅడుగు, మణుగూరు, ఏప్రిల్ 19 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధి శివలింగాపురం ఏరియాలో 3 కోట్ల రూపాయల వ్యయంతో 16 లక్షల లీటర్ల కెపాసిటీ గల వాటర్ ట్యాంక్ నిర్మాణానికి రిబ్బన్ కట్ చేసి భూమిపూజ నిర్వహించిన ఎమ్మెల్యే పాయం. అనంతరం వాటర్ ట్యాంక్ నిర్మాణ ప్రాంగణాన్ని సందర్శించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ శివలింగాపురంలో 16 లక్షల లీటర్ల కెపాసిటీ గల వాటర్ ట్యాంక్ నిర్మించుకోవడం చాలా సంతోషకరమని మరి కొద్ది నెలలలో మున్సిపాలిటీ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలకు నీటి బాధలు తప్పుతాయని ప్రతి కుటుంబానికి త్రాగునీరు అందిస్తామని వాటర్ ట్యాంక్ కట్టడంలో నాణ్యతలో ఏమాత్రం రాజీ పడకుండా నాణ్యతగా వాటర్ ట్యాంక్ పూర్తిచేసి ప్రజలకు త్రాగునీరు అందుబాటులోకి తేవాలని అన్నారు. మున్సిపాలిటీ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని తెలియజేశారు. ప్రజలు త్రాగునీరు సమస్యలతో బాధపడుతున్న తరుణంలో ప్రజల కోరిక మేరకు వాటర్ ట్యాంక్ నిర్మిస్తున్న పినపాక నియోజకవర్గ శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు.

ఈ యొక్క కార్యక్రమానికి మణుగూరు ఎమ్మార్వో రాఘవ రెడ్డి,ఎంపీడీవో శ్రీనివాస రావు,మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిరినకి నవీన్,టౌన్ అధ్యక్షుడు శివ సైదులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అనంతరావు పల్లిలో గ్రామ దేవతలను దర్శించుకున్న ఆంక్షరెడ్డి



తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 19 :సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అనంతరావుపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న గ్రామ దేవతల ఆలయాల ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు శనివారం తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆంక్షరెడ్డి ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ దేవతల అనుగ్రహం తో అందరూ బాగుండాలని గ్రామ దేవతలను వేడుకోవడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగరాజు నేత, జనరల్ సెక్రెటరీ సురేష్,గజ్వేల్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బైరం రమేష్, కాంగ్రెస్ నాయకులు దామనమైన మల్లేశం, దార మల్లేశం, తుమ్మ స్వామి,కిషన్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# లక్షలాదిగా తరలుదాం

**– వరంగల్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం**
**– తెలంగాణ గలం బలం దళం బిఆర్ఎస్ కేసీఆర్**
**– కెసిఆర్ 10 సంవత్సరాల పరిపాలన కాలం స్వర్ణ యుగం**
**– గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి**



తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 19 : కుకునూరు పల్లి మండలంలోని కోల ఆంజనేయులు ఫంక్షన్ హాల్ లో, మరియు కొండపాక మండలం వైష్ణవి గార్డెన్ లో ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ కుకునూరు పల్లి పార్టీ మండల సన్నాహక సమావేశంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి తో కలిసి పాల్గొన్న వంటేరు ప్రతాప్ రెడ్డి ఈ సందర్భంగా వంటేరు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గం లోని ప్రతి ఊరు వాడనుండి ఉప్పెనల గులాబీ దండు కదిలి వరంగల్ సభను భారీ ఎత్తున విజయవంతం చేయాలని గులాబీ సైనికులకు దిశా నిర్దేశం చేశారు. గత కేసిఆర్ 10 సంవత్సరాల పరిపాలన కాలం స్వర్ణ యుగము అన్నారు గజ్వేల్ మండలం నుండి భారీ ఎత్తున తరలిరావాలని టిఆర్ఎస్ గులాబీ దండును పిలుపునిచ్చారు వరంగల్లో జరిగే రజతోత్సవ తెలంగాణ రాష్ట్రానికి ప్రతిష్టాత్మకమన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల గుండెల్లో రైళ్లు పరిగెత్తే విధంగా వరంగల్ సభ ఉంటుందన్నారు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ఎక్కడికక్కడ నిన్న చెయ్యాలని పిలుపునిచ్చారు ప్రజలను చైతన్యవంతం చేయాలని కార్యకర్తలకు సూచించారు గతంలోని కేసీఆర్ ప్రభుత్వం కుక్కునూరు పల్లి మండల ప్రజల చిరకాల వాంఛ అయినటువంటి మండల సాధనను కెసిఆర్ మీకోసం ఆలోచించి నూతన మండలాన్ని ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్ ది అన్నారు గత 70 సంవత్సరాలు పరిపాలన కాలంలో అభివృద్ధి సంక్షేమం శూన్యం అన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు తెలంగాణ రాష్ట్ర ప్రజల బతుకులు ఏ విధంగా ఉండేవి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టిన తర్వాత కెసిఆర్ హయాంలో అంచలంచెలుగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమంలో భారతదేశంలో ముందు వరుసలో నిలిచిందన్నారు గత కేసీఆర్ ప్రభుత్వం హయాంలో మూడు లక్షల టన్నుల వరి ధాన్యాన్ని పండించి భారతదేశానికి అన్నం పెట్టి అన్నపూర్ణగా తెలంగాణ రాష్ట్రాన్ని మార్చిన ఘనత కేసిఆర్ ది అన్నారు రైతు భరోసా నాయకుడు కేసీఆర్ అన్నారు కెసిఆర్ హయంలో భూమి మీద రేట్లు పెరిగితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో భూముల రేట్లు దివాలా తీసినయని తెలిపారు కాంగ్రెస్ పార్టీ మార్పు మార్పు తీసుకువస్తామని చెప్పి ఏం మార్పు తీసుకువచ్చారో తెలంగాణ రాష్ట్రాన్ని ఎలా దివాళ చేస్తున్నారు ప్రజలు గమనించాలని తెలిపారు బిజెపి ఎంపీ రఘునందన్ రావు ఎక్కడ అని ప్రశ్నించారు ప్రజల ఓట్లతో గెలిచి ప్రజల మధ్యకు రాకుండా అభివృద్ధి చేయకుండా మొహం చాటేస్తున్న బిజెపి ఎంపీ రఘునందన్ రావు అడ్రస్ ఎక్కడ అని ప్రశ్నించారు భారత రాష్ట్ర ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాల వలన తులం బంగారం 98 వేలకు చేరిందని పేద మధ్యతరగతి ప్రజలు బంగారం కొనే పరిస్థితిలో లేదని తెలిపారు కెసిఆర్ లాంటి స్వర్ణ యుగం పాలన కావాల్నా లేదా ఈ పాతాళానికి రాష్ట్రాన్ని దేశాన్ని దివాలా తీస్తున్న కాంగ్రెస్ బిజెపి పాలన కావాలా అని ప్రజలు ఆలోచించాలన్నారు రాజకీయాలు అంటే జేబులు నింపుకోవడం అవినీతికి పాల్పడటం అందుబాటులో లేకపోవడం అని కాదు అన్నారు నాయకుడంటే ప్రజలకు సేవ చేసే విధంగా ఉండాలి ప్రజలకు అందుబాటులో ఉండాలి ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకోవాలని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో అబద్ధపు పునాదుల మీద ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 15 నెలల కాలంలో హామీలను తుంగలో తొక్కిందన్నారు 6 గ్యారంటీలను విస్మరించిందన్నారు కాంగ్రెస్ పాలనలో ప్రజలకు కష్టాలు ఎక్కువయ్యాయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు చీదరించుకుంటున్నారని తెలిపారు గత కేసీఆర్ ప్రభుత్వం ఏ సంక్షేమ పథకాన్ని అమలు చేసిన ఈ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన పార్టీలకతీతంగా పేద ప్రజలకు ఇవ్వడం జరిగిందన్నారు కానీ నేడు కాంగ్రెస్ పార్టీ నాయకులు పంచుకోవడం చాలా దారుణం అన్నారు పేద మధ్య తరగతి ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తుందని మండిపడ్డారు గత కెసిఆర్ ప్రభుత్వంలో అవినీతి లేకుండా గడపగడపకు సంక్షేమ ఫలాలు అందించిన ఘనత కేసీఆర్ ది అన్నారు కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇవ్వడం లేదన్నారు, పెన్షన్లు ఇవ్వడం లేదన్నారు, మహిళలకు 2500 రూపాయలు ఇవ్వడం లేదన్నారు, చదువుకున్న విద్యార్థులకు స్కూటీలను పంపిణీ లేదన్నారు, రైతు భరోసాను ఎగ్గొట్టారన్నారు, రైతు రుణమాఫీ పూర్తి చేయలేదన్నారు, రైతు బీమా ఊసే లేదన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలను నమ్మించి మోసం చేసిందని మండిపడ్డారు తెలంగాణ రాష్ట్రంలో గజ్వేల్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పందికొక్కుల్లాగా తింటున్నారన్నారు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు వసూళ్లకు తెర లేపుతున్నారని తెలిపారు కాంగ్రెస్ పార్టీ సంక్షేమ ఫలాలు కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకులకు మాత్రమే ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని తెలిపారు ప్రజల సొమ్మును ప్రజలకు పంచాలని హెచ్చరించారు 6000 కోట్ల ప్రజాధనాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులకు పంచిపెడతా మనడం చాలా దారుణం అన్నారు ఇందిరమ్మ ఇండ్ల ఊసేయలేదన్నారు కేవలం కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి మంత్రులు కొబ్బరికాయలతో పరిమితమైతున్నారని తెలిపారు రేషన్ కార్డుల కోసం మీ సేవలో ప్రజా పాలనలో అప్లికేషన్లు తీసుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఒక్కరికి కూడా కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన దాఖలాలు లేవని మండిపడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వ విధానాల వలన రేవంత్ రెడ్డి అసమర్థ పాలన వలన తెలంగాణ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు బిల్డర్లు కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకుంటారని వ్యాపారాలు నడవక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు 400 ఎకరాలలో చెట్లను నరికివేస్తూ అక్కడున్న మూగజీవాలను భయభ్రాంతులకు గురిచేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పెట్టు లాంటిదని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క పనిలో కూడా విజయం సాధించలేదని ఎద్దేవ చేశారు మూసీ నది ప్రక్షాళనలో విఫలమయ్యారని, హైడ్రాలో హైదరాబాద్ ప్రజలు ఛీ కొట్టారని, గచ్చిబౌలి భూములలో సుప్రీంకోర్టు అధికారం సస్పెండ్ చేస్తామని చెప్పడం రేవంత్ రెడ్డి సర్కార్ కు చెంపపెట్టు లాంటిదని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని తెలిపారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు కూలిపోతుందో అని రేవంత్ రెడ్డి భయపడుతున్నారని తెలిపారు గజ్వేల్ నియోజకవర్గం లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ కి మణిహారంగా రింగ్ రోడ్డు నిర్మాణం అగ్రికల్చర్ కళాశాల నిర్మాణం ఫారెస్ట్ కళాశాల నిర్మాణం హార్టికల్చర్ కళాశాల నిర్మాణం, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టుల నిర్మాణం, మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి మంచినీరు అందించడం ఎడ్యుకేషన్ హబ్బు నిర్మాణం ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం ఐ ఓ సి బిల్డింగ్ నిర్మాణం ప్రతి ఊరికి డబుల్ రోడ్ల నిర్మాణం రోడ్లకు ఇరువైపులా పచ్చని చెట్ల ఏర్పాటు చేయడం ప్రతి గ్రామాన్ని పరిశుభ్ర ఆరోగ్య గ్రామంగా మార్చడం గ్రామాల రూప రేఖలు మార్చడం గ్రామాల ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం మరి గ్రామాలలో కుల సంఘాల భవనాలు ఫంక్షన్ హాల్ నిర్మాణాలు వైకుంఠధామాల నిర్మాణాలు లాంటి ఎన్నో అభివృద్ధి సంక్షేమ ఫలాలను అందించిన ఘనత కేసిఆర్ ది అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బడే భాయ్ చోటే బాయ్ లా ఆలింగనం చేసుకుంటూ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని మండిపడ్డారు. కనీసం కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి మంత్రులు తెలంగాణ రాష్ట్రానికి రావలసిన నిధులను రాబట్టడంలో విఫలమయ్యారని మండిపడ్డారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి యాదాద్రి నిర్మాణం చేపట్టడం చారిత్రాత్మకం అన్నారు. మరో తిరుపతిగా ఈ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం అవతరించిందని తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ సభ వద్దకు చేరుకొని కేసీఆర్ చెప్పే ప్రసంగాని విని ఆ మాటలు గ్రామాలలో చర్చకు పెట్టి కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను ప్రశ్నించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, కొండపాక మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, మాజీ జెడ్పిటిసి అనంతుల అశ్విని ప్రశాంత్, మాజీ ఎంపీపీలు బోద్దుల కనకయ్య, బైరెడ్డి రాధాకృష్ణా రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ భగవాన్, ఎన్ఆర్ఈజీఎస్ కౌన్సిల్ మెంబర్ కోలా సద్గున, సీనియర్ నాయకులు భద్రప్ప లక్ష్మణ రాజు కో ఆప్షన్ నెంబర్ అజీముద్దీన్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచులు ఎంపిటిసిలు పిఎసిఎస్ డైరెక్టర్లు ఆత్మ కమిటీ డైరెక్టర్లు కో ఆప్షన్ నెంబర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ఐదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోల సమావేశం

**- బిబిప్రధానోపాధ్యాయురాలు కుమారి మేఘనకు పలువురి ప్రశంసలు**



తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 19 : హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (హై స్కూల్) ఆవరణలోని ప్రాథమిక పాఠశాల యందు శనివారం రోజున ఐదో తరగతి విద్యార్థుల వీడ్కోల సమావేశంజరిగింది. ఈ సమావేశాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కుమారి శనిగరపు మేఘన ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా, మాడుగుల ఫ్రాన్సిస్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రిటైర్డ్ గెజిటెడ్ హెడ్మాస్టర్ వేల్పుల రత్నం, ప్రజా సంఘాల నాయకులు వేల్పుల ప్రభాకర్, స్థానిక పాత్రికేయుడు కేసరి. మధుకర్ రావు, పాఠశాల హిందీ స్కూల్ అసిస్టెంట్ మంగళపల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథి మాడుగుల ఫ్రాన్సిస్ మాట్లాడుతూ... క్రమశిక్షణ తో పాటు సక్రమమైన విద్యను విద్యార్థులు అభ్యసించాలని చక్కటి విద్యతో విద్యావంతులు కావాలని అన్నారు. ప్రధానోపాధ్యాయురాలు కుమారి మేఘన ఈ పాఠశాలలో పనిచేయడం విద్యార్థుల అదృష్టమని, అలాగే మేఘన కూడా మంచి విద్యాబోధనతో, అంకుటీత దీక్షతో నాణ్యమైన విద్యను నాలుగో తరగతి, కొత్తగా ఐదో తరగతి విద్యార్థులకు బోధించిందని ,ఇంకా విద్యాబోధన చేస్తూ, వృత్తిలో మేఘన రాణించాలని, అంచెలంచెలుగా ఆమె ఎదగాలని భగవంతుని ప్రార్థిస్తూ ఆశీర్వదించారు. మరో అతిథి అయిన రిటైర్డ్ గెజిటెడ్ హెడ్మాస్టర్ వేల్పుల రత్నం మాట్లాడుతూ... ప్రధానోపాధ్యాయురాలు అయినా కుమారి శనిగరపు మేఘన ఈ పాఠశాలలో కొత్తగా ఉద్యోగంలో చేరి ఒక కొత్త ఆలోచనతోటి ఐదవ తరగతి పిల్లలు పరీక్షలు రాసిన తర్వాత వారు మళ్ళీ ఆరో తరగతి చదవాలి కాబట్టి ఐదవ తరగతి విద్యార్థులకు పాఠశాల వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయమని ప్రధానోపాధ్యాయురాలు మేఘనను కొనియాడారు. ఇంకా మేఘన సరికొత్త కార్యక్రమాలు, కొత్త విషయాలతో భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో చేయాలని పాఠశాల అభివృద్ధికి, సరైన విద్యను విద్యార్థులకు అందించడం కోసం మా యొక్క సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు మేఘన మొదటి పోస్టింగ్ హుజురాబాద్ ప్రాథమిక పాఠశాలకు కావడం చాలా సంతోషమని వేల్పుల రత్నం తెలిపారు. ఈ పాఠశాలలో 5వ తరగతి చదివిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. మరొక అతిథి స్థానిక పాత్రికేయుడు కేసరి మధుకర్ రావు మాట్లాడుతూ....ప్రతి పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఉన్నత చదువులు కాలేజీలో చదువుకోవడానికి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోల సమావేశం నిర్వహించుకుంటారని, కానీ ప్రధానోపాధ్యాయులైన కుమారి శనీగరపు మేఘన ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ప్రభుత్వ హైస్కూల్ లో మరియు గురుకుల పాఠశాలలో ఆరవ తరగతి చదువుకోవడానికి వెళ్తున్న విద్యార్థుల కోసం ఈ వీడ్కోల సమావేశం ఏర్పాటు చేయడం మంచి పరిణామం అని అన్నారు."విద్య లేనివాడు వింత పశువు"అని విద్యార్థులు ఆరో తరగతి నుండి చాలా చక్కగా ఏకాగ్రతతో మంచి నడవడితో, క్రమశిక్షణతో బాగుగా చదువుకొని మీ తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తేవాలని అన్నారు. తల్లిదండ్రులను, గురువులను, పెద్దలను ఎల్లప్పుడూ గౌరవించాలని అలాగే చదువుతోపాటుగా విద్యార్థులు తమకు తోచిన రంగాలలో క్రీడలు, సాహిత్యం, నృత్యం, సంగీతం, పాటలు, నటన, తోపాటు విద్య మరియు వైద్య రంగంలో ప్రతిభ కనబరచి, తమ నైపుణ్యాన్ని చాటుకోవాలని అన్నారు. పాఠశాల హిందీ సబ్జెక్ట్ స్కూల్ అసిస్టెంట్ మంగళపల్లి సంపత్ మాట్లాడుతూ.... ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హుజరాబాద్ లో ఒకటో తరగతి నుండి 5వ తరగతి చదువుకొని పై తరగతి కోసం పోతున్న సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కుమారి శనిగరపు మేఘన గారిని, ముఖ్య అతిథులుగా వచ్చిన ఫ్రాన్సిస్ , అలాగే ఎన్నో సలహాలు సూచనలు అందిస్తున్న వేల్పుల రత్నం, అలాగే సమాజంలో జరుగుతున్న అన్ని విషయాలను ప్రజలకు చేరవేసె వార్తాపత్రిక మిత్రుడు కేసరి మధుకర్ రావుకి, అలాగే విద్యార్థినీ విద్యార్థులు పై తరగతికి పోతున్న సందర్భంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం పట్ల శుభాభినందనలు తెలియజేశారు. సంపత్ మాట్లాడుతూ.. కుమారి మేఘనా మేడమ్ జిల్లా డీఎస్సీలో మొదటి ర్యాంకు తెచ్చుకొని అక్టోబర్ మాసంలో ఇదే పాఠశాలలో పోస్టింగ్ తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. మేఘన ముందు ముందు ఎంతో మర్యాదగా, వినయంగా, సమన్వయంతో, ప్రేమానురాగాలతో ఉపాధ్యాయ వృత్తికి వన్నె తేవాలని ఆశిస్తూ అభినందించారు.ఆ తర్వాత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలైన కుమారి మేఘన మాట్లాడుతూ.... విద్యార్థులు మంచిగా చదువుకొని ఆటపాటలతో రాణించాలని, క్రమశిక్షణతో చక్కటి చదువుతోపాటు తల్లిదండ్రులను, గురువులను పెద్దలను గౌరవించాలని, అలాగే మీ ప్రతిభను గుర్తించాలని ఆమె కోరారు. కార్యక్రమానంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేయడంతో పాటు కేక్ కట్ చేసి విద్యార్థులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## అనంతరావు పల్లి లో ఘనంగా ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు



తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 19 : అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అనంతరావుపల్లి గ్రామంలో శనివారం శ్రీ దుర్గా మాత, ఎల్లమ్మ తల్లి, మహంకాళి అమ్మ తల్లి, మత్తడి పోచమ్మ తల్లి, మరియు నాభి శిల ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు, వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు గజ్వేల్ ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి మాట్లాడుతూ, అందరికీ అమ్మవారి కరుణాకటాక్షాలు ఉండాలని అనంతరావుపల్లి గ్రామంలో అత్యంత సుందరంగా గ్రామ దేవతల ఆలయం నిర్మించడం అభినందనీయమని ఇంత చక్కటి కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు, సకాలంలో వర్షాలు పడి పండిన పంటలకు గిట్టుబాటు ధర వచ్చి రైతులంతా సుభిక్షంగా ఉండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో తీగుల్ తాజా మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రావు, కప్ప భాస్కర్, దామనమైన మల్లేశం యాదవ్, దావుగారి యాదం, దావుగారి కిషన్ బైరాం రమేష్,దార మల్లేశం ఆత్మ కమిటీ డైరెక్టర్లు, సయ్యద్ బాబా,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి అవగాహనలో పాల్గొన్న ఎమ్మెల్యే






తొలి అడుగు, ధర్మారం, ఏప్రిల్ 19 : తెలంగాణ ప్రభుత్వము రెవెన్యూ శాఖ తెలంగాణ భూభారతి కొత్త చట్టం ఆర్ ఓ ఆర్ గురించి ధర్మారం మండలం మేడారం గ్రామంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ గారితో కలిసి పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్. అనంతరం బంజేరుపల్లె గ్రామానికి చెందిన పులిపాక మల్లమ్మ ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు సంబంధించిన లక్ష రూపాయలు చెక్కును అందజేసారు, ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ. తెలంగాణ ప్రభుత్వము రెవెన్యూ శాఖ తెలంగాణ భూ భారతి కొత్త చట్టం ఆర్ఓఆర్ గురించి ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొనందుకు చాలా సంతోషంగా ఉందని,డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు భారతి కొత్త చట్టాన్ని ప్రారంభించడం జరిగిందని,ప్రజలకు మేలు చేసే ఆలోచనతో ప్రభుత్వం ముందుకు వచ్చి ఇట్టి భూ భారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని,దీని వల్ల ఒక గ్రామానికి చెందిన భూ వివరాలు అన్ని గ్రామ పంచాయతీల స్థాయిలో సెక్రటరీ గారికి అందుబాటులో ఉండటం జరుగుతుందని,భూములకు రక్షణ కల్పించడానికి తెలంగాణ ప్రభుత్వం భూ భారతి పోర్టల్‌ను ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయడం జరుగుతుందని,దీనివల్ల రైతాంగానికి చాలా మేలు జరుగుతుందని,గత ప్రభుత్వ పాలకులు అనాలోచితంగా తెచ్చిన ధరణి చట్టం ఎన్నో సమస్యలకు కారణమైందని,ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రజలకు ఉపయోగపడే పోర్టల్ తీసుకు వచ్చామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుల మధ్య ఆన్లైన్ చిచ్చు..

తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్ : తేదీ 13.04.2025 నాటి మద్యాహ్నం 13:30 గంటల సమయంలో ఫరూక్నగర్ మండలం, లింగారెడ్డి గూడ గ్రామ పంచాయతీ సెక్రటరీ అయిన బొద్ద అర్జున్ షాద్ నగర్ పిఎస్ కి వచ్చి ఇచ్చిన ఫిర్యాదు ఏమనగా లింగారెడ్డి గూడ గ్రామ శివారులో గల %మీాచీ% కంపెనీ సమీపంలో %చీ�, %-44 పక్కన ఖాళీ స్థలంలో గత రాత్రి అనగా 12/13-04.2025 నాటి గుర్తు తెలియని వ్యక్తులు ఒక గుర్తు తెలియని మగ వ్యక్తిని గొంతు కోసి, కడుపులో కత్తి పోట్లు పొడిచి చంపి పడేసినారని, అట్టి చనిపోయిన వ్యక్తి యొక్క వయస్సు సుమారుగా 25-30 సంవత్సరాలు కలిగి ఉండి కుడి చెయ్యి పై జై బాలయ్య అని, ఎడమ చెయ్యి పై బాక్స్ గుర్తు మరియు ఎడమ వైపు ఛాతీ పై పచ్చ బొట్లు గలిగి ఉన్నాడు అని, ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు అతనిని కత్తి తో పొడిచి హత్య చేసినట్లు కనపడుతున్నదని అని పిఎస్ నందు ఫిర్యాదు చేయగా క్రైం. నెం.395/2025, %ఖ/o 103 దీచీు% లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించనైనది.

ఫిర్యాదిదారుడు: పేరు : బొద్ద అర్జున్ వృత్తి: పంచాయతీ కార్యదర్శి, లింగారెడ్డిగూడ గ్రామ పంచాయతీ, ఫరూక్ నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా

మృతుడి వివరాలు:

కిలరి సాయి రాహుల్ కిలరి రామయ్య, వయస్సు: 23 %ఎం, =/శీ% చిన్న దేవులపురం, గ్రామం, బండి ఆత్మకూర్ మండలం, నంద్యాల జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం.

నింధితుల వివరాలు:

1. శాఖమూరి వెంకటేష్ ఏ గుల్లి , వయస్సు 23 సం..,

చిన్న దేవాలపురం గ్రామం, బండి ఆత్మకూరు మండల్, నంద్యాల జిల్లా, ఆంధ్రప్రదేశ్ స్టేట్. మరియు ఐదుగురు నిందితులు.

నేర నిర్వహణ పద్ధతి

మృతుడు కెలరి సాయి రాహుల్ మరియు నేరస్తుడు అయిన %ూా%1 వెంకటేష్ ఏ గుల్లి ఇద్దరూ ఒకే గ్రామస్తులు మరియు చిన్నప్పటి నుండి స్నేహితులు అయితే ఒక సంవత్సరం క్రితం మృతుడు లెవెన్ విన్నర్స్ ఆన్లైన్ క్యాపినో అనే ఆన్లైన్ బెట్టింగ్ గేమ్ ను %ూా%1 అయిన వెంకటేష్ కు చూపించి ఆడమని ప్రోత్సహిస్తాడు. దానితో వెంకటేష్ అట్టి ఆటకు అలవాటు పడి దాదాపు 15 లక్షల వరకు పోగొట్టుకుంటాడు. మరియు గత వారం రోజుల క్రితం కూడా నేరస్తుడైన %ూా%1 వెంకటేష్ దగ్గర 3 లక్షల రూపాయలు ఉండగా మృతుడు సాయి రాహుల్ మళ్లీ లెవెన్ విన్నర్స్ ఆన్లైన్ క్యాపీన్ బెట్టింగ్ ఆట ఆడమని నేను తప్పక డబ్బులు గెలిపిస్తానని ఆశ చూపి ఆడిస్తాడు. కానీ నేరస్తుడు అయిన %ూా%1 వెంకటేష్ అట్టి ఆట ఆడి మొత్తం మూడు లక్షల పోగొట్టుకుంటాడు. అప్పుడు ఇట్టి డబ్బులు విషయంలో ఇద్దరి మధ్యలో గొడవ జరిగి నేరస్థుడు వెంకటేష్ తన డబ్బులు ఇవ్వమని అడగగా మృతుడు ఇవ్వనని ఏం చేసుకుంటావో చేసుకో ఎక్కువ మాట్లాడితే నీ సంగతి చూస్తా, నిన్ను చంపిస్తా అంటూ బెదిరించగా నేరస్థుడు ఇక వీడు అన్నంత పని చేస్తాడని వాడిని చంపాలనే నిర్ణయించుకుని సూరారం లో తన స్నేహితులైన. కార్ డ్రైవర్ %=/శీ% నంద్యాల లతో కలిసి రోడ్డు ప్రక్కన కత్తులు తయారు చేసే వారి వద్ద మూడు కత్తులు కొనుక్కొని కుత్బుల్లాపూర్ లో %ూా%6. సహాయంతో ఒక



ఆర్టిగాస్ కార్ నెం. %ూ30ూా%6338 (సెల్ఫ్ డ్రైవింగ్) రెంటుకు తీసుకొని తేదీ: 12.04.2025 నాటి రాత్రి అందాజ 10:30 గంటలకు మృతుడు కీలరి సాయి రాహుల్ ను, రంగా రెడ్డి జిల్లా, ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డిగూడెం గ్రామ శివారులో %చీఎ%-44 రోడ్డు ప్రక్కన గల నిర్మానుష్య ప్రదేశంలోకి పిలిపించి అందరూ కలిసి మద్యం సేవించి మృతడిని కత్తితో మెడ పై కోసి, కడుపులో, చాతీ పై పొడిచి హత్య చేసి శవాన్ని అక్కడే వదిలేసి అతని ఫోన్ తీసుకొని %ూా%1 వెంకటేష్ ముందు తన బైక్ నెం. గల దానిపై వెనుక వారి రెంటుకు తెచ్చిన కారులో మిగతా నేరస్తులు అక్కడి నుండి పారిపోయి బహదూర్ పల్లి గండి మైసమ్మ వద్ద ఉన్న %ూా%6. చిన్న ఇంటి వద్ద ఆ రాత్రి తల దాచుకొని మరునాడు అక్కడి నుండి పారిపోతారు. ఇట్టి హత్యకు సహకరించినందుకు గాను %ూా%1 వెంకటేష్, %ూా%3 చెరో 50 వేలు రూపాయలు ఇచ్చి ఇంకా తర్వాత 2 లక్షల రూపాయలు ఇస్తానని ఒప్పుకుంటాడు. మరియు %ూా%4 10 వేల రూపాయలు,5 5 వేల రూపాయలు ఇచ్చాడు.

కేసును ఛేదించిన విదానము: రామ్ కుమార్ శంషాబాద్, శ్రీ. హుస్సేన్ నాయుడు %×/జ.ూజూ% షాద్ నగర్ గార్ల ఆధ్వర్యంలో, టెక్నికల్ సంజయ్ కుమార్ , ఇన్స్పెక్టర్ %ూూ% అండ్ %జూూ% సైబరాబాద్ వారి సహకారంతో ఇట్టి కేసు ను తేదీ 20.04.2025 నాడు మధ్యానం 12 గంటలకు ఆరంఘర్ చౌరస్తా వద్ద కేసు విచారణాధికారి పి. విజయ్ కుమార్, ఇన్స్పెక్టర్., షాద్ నగర్. %ూా, ూ%. వెంకటేశ్వర్లు %ఇ×, ూ×% శరత్ మరియు సిబ్బంది సహకారంతో పై నేరస్తుడిని పట్టుకోవడం జరిగింది, ఇట్టి కేసు చెదనలో చాకచక్యంగా వ్యవహరించిన షాద్నగర్ డివిజన్ పోలీస్ అధికారులను అభినందించి వారికి తగిన రివార్డ్ లను పై అదికారుల ద్వారా ఇప్పించడం. జరుగుతుంది..